ప్రభాత ఉదయం
తెలుగు దినపత్రిక

సంపుటి: 3 | సంచిక: 315 | పేజీలు: 6 | వెల: రూ.3/- | సోమవారం 23 ఫిబ్రవరి 2026 | ఎడిటర్: ఎం.దామోదర్ రెడ్డి



## రిపోర్టర్లు కావలెను

అత్యంత ప్రజాదరణ పొందిన ప్రభాత ఉదయం తెలుగు దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ వ్యాప్తంగా జిల్లా, మండల మరియు నియోజకవర్గాల వారీగా రిపోర్టర్లు కావలెను.

ఉదయం తెలుగు దినపత్రిక

సంప్రదించండి
ఫోన్: 93910 89608


# ప్రతీ ఎకరాకు నీరందిస్తాం

### భూసేకరణ కోసం 600 కోట్లు మంజూరు చేస్తాం

### నెల లోపల దేవాదుల పంప్ రిపేర్ చేయాలి


### తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (ప్రభాత ఉదయం)**

ములుగు జిల్లాలోని తుపాకులగూడెం వద్దనున్న దేవాదుల ఎత్తిపోతల ప్రాజెక్టు ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించారు. పనుల పురోగతిపై సమీక్షించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.రివ్యూ లో సీఎం రేవంత్ రెడ్డి గారి పాయింట్స్.జూన్ 2 లోపల భూసేకరణ కోసం 600 కోట్లు మంజూరు చేస్తాం.. బడ్జెట్ లో పే అన్ని అంచనాలను ప్రభుత్వం ముందు ఉంచి ఆమోదం తీసుకోవాలి.మార్చి లో మంత్రి వర్గ సమావేశం ఏర్పాటు చేసి అన్ని అంచనాలకు ఆమోదం తెలియజేస్తాం.నెల లోపల దేవాదుల పంప్ రిపేర్ చేయాలి.అసెంబ్లీ సమావేశాల సమయం లో ఎమ్మెల్యేలు ,అధికారులతో దేవాదుల పైన కమిటీ హాల్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి అన్ని ప్రాజెక్టుల భూ సేకరణ కోసం ప్రత్యేక కార్పస్ ఫండ్ ఏర్పాటు చేస్తాం.పరిహారం గ్రీన్ ఛానల్ లో నిధులు మంజూరు చేస్తాం.భూ సేకరణ జాప్యం వల్ల ప్రాజెక్ట్ ల పనులు ఆగడానికి వీలు లేదు. రామప్ప చెరువు నుంచి జంపన్న వాగు కు నీరు అందించే ప్రణాళిక పైన నివేదిక ఇవ్వాలి.గోదావరి జలాల వివాదం కొన్నాళ్లుగా రాజకీయరంగు పులుముకుందని చెప్పారు. గడిచిన పదేళ్లలో ప్రాజెక్టులు పూర్తిచేసి ఉంటే ఇప్పుడు





### ఇండ్లు కూల్చడమంటే ప్రజల

# బతుకులను కూల్చడమే

### నీకేంటి రేవంత్ రెడ్డి..జూబ్లీహిల్స్‌లో 100కోట్లతో ప్యాలెస్ కట్టుకుంటున్నావు..రోడ్డున పడేది పేదలు

### కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూముల రేట్లు పడిపోయాయి..హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్

### హైడ్రా ముసుగులో దోపిడీ..

### భయపడకండి..మీకు అండగా ఉంటాం..మధు పార్క్ అపార్ట్‌మెంట్ వాసులకు హరీశ్‌రావు భరోసా

**రాజేంద్రనగర్,ఫిబ్రవరి22(ప్రభాత ఉదయం )**

కేసీఆర్ మంచి నీళ్లు ఇచ్చి బతుకులను నిలబెడితే.. సీఎం రేవంత్ రెడ్డి బుల్డోజర్లు పెట్టి వారి జీవితాలను కూలగొడుతున్నాడని మాజీ మంత్రి,బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్‌రావు విమర్శించారు. డీపీఆర్ లేదు..ఎఫ్‌టీఎల్ తేలలేదు..అనుమతులు లేవు..ఏ చట్టం ప్రకారం ఇండ్లు ఖాళీ చేయమని నోటీసులు ఇస్తున్నారని మండిపడ్డారు.ఇండ్లు కూల్చే బదులు నీళ్ల ట్యాంకులో విషం కలిపి చంపండి అని తల్లులు ఆవేదన చెందుతున్నా ఈ ప్రభుత్వానికి కనీస కనికరం లేదా అని ప్రశ్నించారు.మధు పార్క్ అపార్ట్‌మెంట్‌కు ఇచ్చిన నోటీసులు భేషరతుగా వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు పేరుతో ఇండ్లు కోల్పోతున్న మధు పార్క్ అపార్ట్‌మెంట్ బాధిత కుటుంబాలను బీఆర్ఎస్ మాజీ మంత్రి,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు,పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి,ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి,మాధవరం కృష్ణారావు,రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇంఛార్జి కార్తీక్ రెడ్డి తదితరులు కలిసి ఆదివారం పరామర్శించారు.కేసీఆర్ ఆదేశాల మేరకు ఇక్కడికి వచ్చినట్లు తెలిపిన హరీశ్ రావు ముఖ్యమంత్రి ..మిగతా 2లో




### యువత వికసిత్ భారత్ నిర్మాణంలో

# భాగస్వాములు కావాలి

### తమకు నచ్చిన రంగాల్లో నైపుణ్యం సాధించాలి

### ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలి

### భారత గౌరవ 13వ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు పిలుపు

### స్వర్ణభారత్ ట్రస్ట్ విజయవాడ ఛాప్టర్ లో యువతతో ముఖాముఖి

**విజయవాడ, ఫిబ్రవరి 22(ప్రభాత ఉదయం)**

యువతరం తమకు తగిన రంగంలో ప్రావీణ్యం సంపాదించి వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలని, తద్వారా సుస్థిర దేశ ఆర్థిక ప్రగతిలో భాగస్వాములు కావాలని భారత గౌరవ 13వ ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడుగారు పిలుపునిచ్చారు. ఆదివారం ఆయన స్వర్ణభారత్ ట్రస్ట్ విజయవాడ ఛాప్టర్ ఆత్కూర్ లో వివిధ నైపుణ్యాభివృద్ధి కోర్సుల్లో శిక్షణ పొందుతున్న అభ్యర్థులతో ముఖాముఖి ముచ్చటించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వెంకయ్యనాయుడు ... మాట్లాడుతూ "మన దేశం ఒకప్పుడు చాలా శక్తిమంతమైన దేశం. ప్రపంచానికి విశ్వగురువు అని పేరుగాంచిన దేశం.మధ్యలో ఇంగ్లీష్ వాళ్ళు, ఇతరులు వచ్చి మన దేశం పై దండయాత్ర చేసి, మన దేశాన్ని దెబ్బతీసి, మన విద్యా విధానాన్ని పాడుచేసి, మన అలవాట్లు కూడా కొన్ని మార్చి పాశ్చాత్య అనుకరణ మనకి ఒక అలవాటుగా తయారు చేసి వెళ్లారు. వాళ్ళని తిట్టుకుంటూ కూర్చొంటే సమస్యకు పరిష్కారం ఉండదు. ఇప్పుడు ప్రపంచంలో అత్యంత వేగంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతున్న దేశం మన దేశం. దానికి కారణం మన యువత, మన ప్రజలే. మనవారందరూ కష్టపడి చదువుకొని శిక్షణ పొంది, తమ తెలివితేటలతో కొత్త విషయాలు కనుక్కొని ముందుకు వెళ్తున్నారు. భారత దేశంలో తెలివిగలవారికి, ప్రతిభావంతులకు కొదవలేదు." అని చెప్పారు.

"2047 నాటికి వికసిత్ భారత్ అవతరించాలని ప్రధాని మోదీ లక్ష్యంగా నిర్దేశించారు. అప్పటికి ప్రతి ఒక్కరూ తమకు నచ్చిన రంగంలో నైపుణ్యం సాధించి, తోటి వారు కూడా నైపుణ్యం సాధించేలా కృషి చేయాలి. ప్రతి ఒక్కరూ అవకాశాలను అందిపుచ్చుకుని ఆదర్శంగా తయారైతే దేశం వికసిస్తుంది. ఎవరి స్థాయిలో వారు రాణిస్తూ మంచి దారిలో వెళ్తే మంచి స్థాయికి చేరుకుంటాం. " అని శ్రీ వెంకయ్యనాయుడు చెప్పారు.

అందరూ పెద్ద పెద్ద చదువులు చదివే అవకాశం ఉండదని, అయినా వారు నిరాశ చెందాల్సిన అవసరం లేదని శ్రీ వెంకయ్యనాయుడు ..మిగతా 2లో

# దేశంలోనే వేగవంతమైన మెట్రో

### మీరట్‌లో ప్రారంభించిన ప్రధాని మోదీ

### గంటకు 120 కిలోమీటర్ల గరిష్ఠ వేగంతో ప్రయాణించనున్న మెట్రో

### నమో భారత్ రైలు సేవలను కూడా ప్రారంభించిన ప్రధాని మోదీ

### పూర్తిస్థాయిలో అందుబాటులోకి వచ్చిన ఢిల్లీ-మీరట్ ఆర్ఆర్‌టీఎస్ కారిడార్



**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 (ప్రభాత ఉదయం)**

దేశంలోనే అత్యంత వేగవంతమైన మెట్రో సేవలు ఉత్తరప్రదేశ్‌లోని మీరట్‌లో ప్రారంభమయ్యాయి. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆదివారం ఈ సర్వీసులను లాంఛనంగా ప్రారంభించి జాతికి అంకితం చేశారు. అనంతరం శతాబ్ది నగర్ స్టేషన్ నుంచి మీరట్ సౌత్ స్టేషన్ వరకు ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌తో కలిసి మెట్రోలో ప్రయాణించారు. ఈ మెట్రో గంటకు గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వేగంతో ప్రయాణిస్తుంది. ఈ మీరట్ మెట్రో దేశంలోనే అతి వేగవంతమైన మెట్రో వ్యవస్థగా నిలిచింది. మీరట్ మెట్రో సేవలు ఆదివారం సాయంత్రం 6 గంటల నుంచి ప్రజలకు అందుబాటులోకి రానున్నాయి. ఈ ఆధునిక రవాణా వ్యవస్థతో నగరంలో ట్రాఫిక్ సమస్యలు తగ్గి ప్రజలకు సౌకర్యం కలుగుతుందని ..మిగతా 2లో

# రామచందర్ రావు అరెస్టు



2

### బాన్సువాడ, కామారెడ్డిలకు వెళ్లేందుకు ప్రయత్నించిన రామచందర్ రావు

### ఉదయం నుంచి హౌస్ అరెస్టు, ఆ తర్వాత అరెస్టు చేసిన పోలీసులు

### రామచందర్ రావు అరెస్టును ఖండించిన కిషన్ రెడ్డి

### కాటిపల్లి వెంకటరమణారెడ్డిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆగ్రహం

## యూత్ కాంగ్రెస్ షర్ట్ లెస్ నిరసనపై తీవ్రస్థాయిలో స్పందించిన ప్రధాని మోదీ

### ఏఐ సదస్సులో కాంగ్రెస్ నగ్న రాజకీయాలు చేసిందన్న ప్రధాని

### కాంగ్రెస్ పార్టీ సైద్ధాంతికంగా దివాలా తీసిందని విమర్శ

### విదేశీ అతిథుల ముందు దేశం పరువు తీశారని ఫైర్

2





### కేసీఆర్ కంటే.. రేవంత్ రెడ్డే

# వెరీ డేంజరస్

### ఎంపీ ధర్మపురి అర్వింద్

**నిజామాబాద్, ఫిబ్రవరి 22 (ప్రభాత ఉదయం)**

కామారెడ్డి జిల్లాలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులపై నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ స్పందించారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడారు. హౌజ్ అరెస్టులతో బీజేపీ నేతలను అణిచివేస్తున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో రేవంతుద్దీన్ అరాచక పాలన నడుస్తోందని విమర్శించారు. హిందువులను భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యేపై దాడి జరిగి రెండ్రోజులు అవుతున్నా.. ఇప్పటివరకు స్పీకర్ ఆరా తీయకపోవడం దారుణమన్నారు. కేవలం 15 శాతం ఓట్ల కోసం ఎంఐఎంకు కాంగ్రెస్ నేతలు ..మిగతా 2లో


# క్రేయాన్స్ హాస్పిటల్‌లో రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ అధికారుల విచారణ

**బుద్వేల్, ఫిబ్రవరి 22 (ప్రభాత ఉదయం)**

చికిత్స పొందుతు శనివారం మధ్నాహ్నం ఆరు నెలల బాలుడు మరణించిన బండ్లగూడ సన్ సిటీ లోని క్రేయాన్స్ హాస్పిటల్ లో ఆదివారం రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు తనిఖీలు నిర్వహించారు. మీడియా లో వచ్చిన కథనాలు, ఉన్నతాధికారుల ఆదేశాలతో ఈ తనిఖీలు నిర్వహించినట్లు రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణీ డాక్టర్ లలితాదేవి తెలిపారు. తనిఖీల్లో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ షీబా హయాత్, నోడల్ ఆఫీసర్ డాక్టర్ వినోద్, నార్సింగి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ హుస్సేన్, డ్రగ్ ఇన్స్పెక్టర్ శ్వేత తో పాటు మరి కొంతమంది వైద్య సిబ్బంది ఈ తనిఖీల్లో పాల్గొన్నారన్నారు. మరణించిన బాలునికి ఇచ్చిన ఇంజక్షన్ గడువు ముగిసిందా.. లేదా అనే విషయం తెలియాల్సి ఉందన్నారు. సీసీ పుటేజీ ని పూర్తి స్థాయిలో పరిశీలించాల్సి ఉందని తెలి పారు. అద్దాలు పగిలి ఉండటంతో సీసీ పుటేజీని పరిశీలించలేకపోయామన్నారు. ఆసుపత్రిలో గడువు ముగిసిన కొన్ని మందులను పక్కన పెడితే వాటిని తీసుకుని ఈ ఇంజక్షన్ ను బాలునికి ఇచ్చారని వారి కుటుంబ సభ్యులు చెబుతున్నారని. మేం ఇచ్చిన ఇంజక్షన్ అది కాదని విచారణలో క్రేయాన్స్ హాస్పిటల్ సిబ్బంది చెప్పడం జరిగిందన్నారు.



క్రేయాన్స్ హాస్పిటల్ వద్ద రంగారెడ్డి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులద..



విచారణ చేపడుతున్న వైద్య బృందం

**ఎన్ ఐసీయు లేనప్పుడు బ్లడ్ ఇన్ఫెక్షన్ ఎక్కువ ఉన్న బాలుణ్ణి చేర్చుకోవడం పొరపాటు:**

క్రేయాన్స్ హాస్పిటల్ లో ఒక్కరే పీడియాట్రిషన్ డాక్టర్ ఉన్నారని, బ్లడ్ లో సీఆర్పీ 5 ఉండాల్సి ఉండగా, మరణించిన బాలుడు రామ్ కు 156 ఉన్నట్లు రిపోర్ట్ లు చెబుతున్నాయని, అలాంటప్పుడు ఆ బాలుణ్ణి ఆసుపత్రిలో చేర్చుకోకుండ అన్ని సౌకర్యాలు ఉన్న ఆసుపత్రికి సిఫార్సు చేస్తే బాగుండేదని రంగారెడ్డి జిల్లా డీఎం హెచ్ డాక్టర్ లలితా దేవి తెలిపారు. ఆ విషయంలో ఆసుపత్రి నిర్వాహకులది తప్పే అన్నారు. సోమవారం ఆసుపత్రికి చిన్న పిల్లల వైద్య నిపుణులను విచారణ కోసం పంపిస్తామన్నారు. అప్పటి వరకు ఆసుపత్రి మూసే ఉంటుందన్నారు.

**నిబంధనలు పాటించని హాస్పిటల్స్ పై చర్యలు తప్పవు డాక్టర్ లలితా దేవి, రంగారెడ్డి జిల్లా డీఎంహెచ్ ఓ**

నిబంధనలకు విరుద్ధంగా హాస్పిటల్స్ నడిపేవారి పట్ల చర్యలు తీసుకోవడం జరుగుతుంది. ఎలాంటి అర్హతలు లేకుండా ఆసుపత్రులు నడిపిస్తుంటే తమ దృష్టికి తీసుకురావాలి. వారిపై తప్పకుండ చర్యలు తీసుకుంటాం.

# ఇండ్లు కూల్చడమంటే ప్రజల బతుకులను కూల్చడమే

మొదటి పేజీ తరువాయి...

రేవంత్ రెడ్డి నిర్ణయాలపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు.మేం మూసీ శుద్ధికి వ్యతిరేకం కాదని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ఎస్టీపీలు కట్టు,మురుగునీరు రాకుండా చెయ్, కేసీఆర్ కట్టిన కాళేశ్వరం పైపులైన్లతో గోదావరి నీళ్లతో మూసీని శుద్ధి చెయ్.కానీ మూసీ అభివృద్ధి పేరిట పేదల ఇండ్లు కూల్చడాన్ని మాత్రమే మేం వ్యతిరేకిస్తున్నామని తెలిపారు.బాపు ఘాట్ వద్ద అహింసా మూర్తిగాంధీ విగ్రహం పెట్టి ఆరాధించాలి తప్ప..ఆ విగ్రహం,నిర్మాణం పేరిట ప్రజల ఇండ్లు కూల్చుతూ,హింసాత్మక మార్గంలో భయాందోళనలకు గురిచేయడం దుర్మార్గమని మండిపడ్డారు.ఇండ్లు ఖాళీ చేస్తారా,లేక జేసీబీ పంపి కూల్చమంటారా అని అధికారులు బెదిరిస్తున్నారని తెలిపారు.రేవంత్ రెడ్డికి ఈ అపార్ట్‌మెంట్ అంటే కేవలం ఇటుకలు,సిమెంట్ మాత్రమే కావచ్చు..కానీ ఒక మధ్యతరగతి వాడికి రెక్కలు ముక్కలు చేసుకుని,బ్యాంకుల చుట్టూ తిరిగి అప్పులు తెచ్చుకుని కట్టుకున్న జీవితకాలపు సొంతింటి కల అది అని పేర్కొన్నారు.ఇండ్లు కూల్చడమంటే ఇక్కడి బతుకులను కూల్చడమే అని స్పష్టం చేశారు.పసిపిల్లలు కంటిమీద కునుకు లేకుండా రేపు పరీక్షలు ఎలా రాస్తారని ప్రశ్నించారు. నీకేంటి రేవంత్ రెడ్డి..జూబ్లీహిల్స్‌లో 100కోట్లతో ప్యాలెస్ కట్టుకుంటున్నావు.రోడ్డున పడేది ఈ పేదలు అని అన్నారు.ఇప్పటివరకు మూసీ ప్రాజెక్టుకు అసలు డీపీఆర్ లేదు.ఎఫ్‌టీఎల్ ఫిక్స్ కాలేదు. ఎన్విరాన్‌మెంటల్ క్లియరెన్స్ రాలేదు.కనీసం సోషల్ ఇంపాక్ట్ అసెస్‌మెంట్ కూడా జరగలేదని హరీశ్‌రావు తెలిపారు.అలాంటప్పుడు నోటీసులు ఎలా ఇస్తారని ప్రశ్నించారు.ఇక్కొండాక ఒక సోదరి మాట్లాడుతూ 'వి వాంట్ కేసీఆర్ బ్యాక్' అని అన్నారని.. రాష్ట్రంలో కచ్చితంగా వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే అని స్పష్టం చేశారు. అప్పుడు ఒక్క ఇల్లు కూడా కూల్చకుండా మూసీని బాగు చేసి చూపిస్తామని తెలిపారు.కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత భూముల రేట్లు పడిపోయాయని పేర్కొన్నారు.హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ పడిపోయిందని..ఎక్కడ చూసినా దోపిడీయే అని విమర్శించారు. హైడ్రా ముసుగులో దోపిడీ, మూసీ ప్రాజెక్టు విషయంలో దోపిడీ,ఫ్యూచర్ సిటీ పేరిట,సెంట్రల్ యూనివర్సిటీ పేరిట,భూముల అమ్మకాల పేరిట అంతా దోపిడీ చేస్తున్నారని మండిపడ్డారు.మేం కేవలం రాజకీయాల కోసం కాదు, ప్రజల కోసం,హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ కోసమే మేం మాట్లాడుతున్నామని తెలిపారు.ప్రభుత్వం భేషజాలకు,పట్టింపులకు పోకుండా..మధు పార్క్ అపార్ట్‌మెంట్‌కు ఇచ్చిన నోటీసులను బేషరతుగా వెనక్కితీసుకోవాలని డిమాండ్ చేశారు.పక్కనే ఓపెన్ ల్యాండ్స్ ఉన్నాయి,వాటిని డెవలప్ చేసుకోవాలని సూచించారు.అంతే కానీ మధ్యతరగతి కుటుంబాల సొంతింటి కలను ఛిద్రం చేయకండని హెచ్చరించారు.మా ఇండ్లు కూలగొట్టే బదులు..మా నీళ్ల ట్యాంకులో విషం కలిపితే మేమంతా తాగి చచ్చిపోతాం..మమ్మల్ని చంపండి అని ఇక్కడ ఒక తల్లి అన్న మాట నన్ను ఎంతగానో కలచివేసిందని అన్నారు. మీరెవరూ ఆందోళన చెందకండి, భయపడకండని సూచించారు.రేపు జరగబోయే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఈ అక్రమాలపై ఎంత దూరమైనా వెళ్తామని స్పష్టం చేశారు.బీఆర్ఎస్సీ పార్టీ, కేసీఆర్ పక్షాన మీకు అండగా నిలబడి,చట్టపరంగా పూర్తి స్థాయి పోరాటం చేస్తామని స్పష్టం చేశారు..

**ఎవరూ అధైర్యపడొద్దు..బీఆర్ఎస్ అండగా ఉంటుంది..మూసీ బాధితులకు సబితాఇంద్రారెడ్డి భరోసా**

గాంధీ సరోవర్ పేరిట మధుపార్క్ అపార్ట్‌మెంట్‌ను ఖాళీ చేయాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్‌పై బాధితులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ఈనేపథ్యంలో బాధిత కుటుంబాలను మాజీ మంత్రులు హరీశ్‌రావు,పట్లోళ్ల సబితా ఇంద్రారెడ్డి,ఎమ్మెల్యేలు సుధీర్ రెడ్డి,మాధవరం కృష్ణారావు,రాజేంద్రనగర్ బీఆర్ఎస్ ఇంఛార్జి కార్తీక్ రెడ్డి తదితరులు కలిసి ఆదివారం పరామర్శించారు.ఈ సందర్భంగా మూసీ బాధితులు తమ ఆవేదన వ్యక్తం చేశారు.మూసీ పేరిట కాంగ్రెస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నదని మూసీ బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ప్రాజెక్టుతో వేలాది కుటుంబాలు రోడ్డున పడతాయని తెలిపారు.మూసీ డెవలప్‌మెంట్ చేసుకోండి కానీ.. మా ఇండ్లను మాత్రం లాక్కోకండని సూచించారు.

రంగారెడ్డి జిల్లాలో భూములను కాంగ్రెస్ ప్రభుత్వం గుంజుకుంటుందని మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి విమర్శించారు.మూసీ ప్రాజెక్టులో గాంధీ విగ్రహం అవసరమే లేదని తెలిపారు.ఈ ప్రభుత్వానికి మానవత్వం లేదని మండిపడ్డారు.ఒక్క ఇళ్లును కూడా టచ్ చేయకుండా రేవంత్ రెడ్డి అరాచకాన్ని మేం అడ్డుకుంటామని తెలిపారు.ఎవరూ అధైర్య పడొద్దని..బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని స్పష్టం చేశారు.ఒక్క ఇళ్లును కూడా టచ్ చేయకుండా మూసీ డెవలప్‌మెంట్ చేయాలని కేసీఆర్ సూచించారని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు.మూసీ బాధితుల ఆవేదన చాలా బాధగా అనిపిస్తోందని అన్నారు. మూసీ అని చెప్పి ప్రజల ఇల్లు కూల్చడం సరికాదని హితవు పలికారు.

## దేశంలోనే వేగవంతమైన మెట్రో

మొదటి పేజీ తరువాయి...

అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ ప్రాజెక్టులో భాగంగా నమో భారత్ రైలు సేవలను కూడా ప్రధాని ప్రారంభించారు. ఢిల్లీ-మీరట్ మధ్య రీజనల్ ర్యాపిడ్ ట్రాన్సిట్ సిస్టమ్ (ఆర్‌ఆర్‌టీఎస్) కారిడార్‌పైనే మీరట్ మెట్రో కూడా నడవడం ఈ ప్రాజెక్టు ప్రత్యేకత. దేశంలో ఒకే మౌలిక వసతులపై రెండు వేర్వేరు రైలు సేవలు నడవడం ఇదే తొలిసారి. నమో భారత్ రైలు సాధారణంగా గంటకు 160 కి.మీ., గరిష్ఠంగా 180 కి.మీ. వేగంతో ప్రయాణిస్తుందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా రూ.12,390 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులను ఆవిష్కరించారు. 82 కిలోమీటర్ల ఢిల్లీ-మీరట్ నమో భారత్ ఆర్‌ఆర్‌టీఎస్ కారిడార్‌ను పూర్తిస్థాయిలో ప్రారంభించారు. దీంతో ఢిల్లీ, మీరట్ మధ్య ప్రయాణ సమయం గణనీయంగా తగ్గనుంది.

### యూత్ కాంగ్రెస్ షర్ట్ లెస్ నిరసనపై తీవ్రస్థాయిలో స్పందించిన ప్రధాని మోదీ

**న్యూఢిల్లీ, ఫిబ్రవరి 22 (ప్రభాత ఉదయం)**

ప్రధాని నరేంద్ర మోదీ కాంగ్రెస్ పార్టీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఢిల్లీలో జరిగిన 'ఇండియా-ఏఐ ఇంపాక్ట్ సమ్మిట్ 2026'లో యూత్ కాంగ్రెస్ కార్యకర్తలు చొక్కాలు విప్పి నిరసన తెలపడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. దేశంలోనే అత్యంత పురాతన పార్టీ అయిన కాంగ్రెస్ సైద్ధాంతికంగా దివాలా తీసిందని ఈ ఘటన స్పష్టం చేస్తోందని ఆదివారం మీరట్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో విమర్శించారు. కొద్ది రోజుల క్రితం ఢిల్లీలోని భారత్ మండపంలో జరిగిన ఈ అంతర్జాతీయ సదస్సులో, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం వంటి అంశాలపై యూత్ కాంగ్రెస్ సభ్యులు ప్రధానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ అర్ధనగ్న ప్రదర్శన చేశారు. ఈ ఘటనపై మోదీ స్పందిస్తూ, "భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలని ప్రజలు కష్టపడుతుంటే, దేశ ప్రగతిని కొన్ని పార్టీలు జీర్ణించుకోలేకపోతున్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద ఏఐ సదస్సును భారత్ నిర్వహించడం ప్రతి ఒక్కరికీ గర్వకారణం. కానీ కాంగ్రెస్ ఈ ప్రపంచ వేదికను తమ నీచ, నగ్న రాజకీయాలకు వాడుకుంది" అని అన్నారు.

## రామచందర్ రావు అరెస్టు

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావును పోలీసులు అరెస్టు చేశారు. కామారెడ్డి, బాన్సువాడలకు వెళ్లేందుకు ఆయన ప్రయత్నించడంతో తార్నాకలోని ఆయన నివాసం వద్ద పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. రామచందర్ రావు నివాసం వద్ద భారీగా పోలీసులను మోహరించారు. రామచందర్ రావును అరెస్టు చేసిన సమయంలో పోలీసులు, బీజేపీ కార్యకర్తల మధ్య తోపులాట జరిగింది. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో రెండు వర్గాల మధ్య ఇటీవల ఘర్షణ జరిగిన నేపథ్యంలో అక్కడకు వెళ్లేందుకు రామచందర్ రావు సిద్ధమయ్యారు. అదే సమయంలో కామారెడ్డిలో బీజేపీ ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి ఇంటిపై కాంగ్రెస్ వారు దాడికి పాల్పడ్డారని ఆరోపిస్తూ అక్కడకు కూడా వెళ్లాలని నిర్ణయించుకున్నారు. ఈ క్రమంలో ఉదయం నుంచి రామచందర్ రావును గృహ నిర్బంధం చేసిన పోలీసులు, ఆ తర్వాత అరెస్టు చేశారు. రామచందర్ రావు అరెస్టును కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ఖండించారు. బాన్సువాడ, కామారెడ్డిలకు ఆయన వెళ్లకుండా అడ్డుకోవడం దారుణమని అన్నారు. కామారెడ్డిలో ఎమ్మెల్యే ఇంటిపై దాడి జరిగిందని, ఇది ఆందోళనకరమని ఆయన అన్నారు. తెలంగాణలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కామారెడ్డిలో గెలిచినందుకు కాటిపల్లి వెంకటరమణారెడ్డిపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రతీకార రాజకీయాలకు పాల్పడటం సరికాదని అన్నారు.



# యువత వికసిత్ భారత్ నిర్మాణంలో భాగస్వాములు కావాలి

మొదటి పేజీ తరువాయి...

యువతకు ధైర్యం చెప్పారు. నర్సింగ్, ఫార్ములేషన్స్, ఎలక్ట్రికల్, ప్లంబింగ్, సీసీ కెమెరాల ఏర్పాటు వంటి వృత్తి కోర్సులకు సమాజంలో చాలా డిమాండ్ ఉందని, వాటిని నేర్చుకుంటే ఎవరి కాళ్లపై వాళ్లు నిలబడవచ్చని శ్రీ వెంకయ్యానాయుడు స్పష్టం చేశారు. "స్వర్ణభారత్ ట్రస్ట్ ముఖ్య ఉద్దేశం పేద వర్గాల పిల్లలు , అమ్మాయిలకు డిమాండ్ ఉన్న కోర్సుల్లో శిక్షణ ఇవ్వడం ద్వారా వాళ్ల కాళ్లపై వాళ్లు నిలబడేలా చేయడం. " అని చెప్పారు.

జీవితంలో పైకి రావాలంటే సన్మార్గంలో నడవాలని శ్రీ వెంకయ్యానాయుడు సూచించారు. ఇటీవల కాలంలో మాధ్యమాల్లో చూస్తున్న కొన్ని పోకడలు, యువత మత్తుకి బానిసలు అవ్వడం, చెడు అలవాట్లకు లోను అవటం వంటి విషయాల పట్ల ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. సంస్కారం లేని ఏ పని అయినా వ్యర్థం అన్నారు. "జీవితంలో పైకి రావాలంటే మొట్టమొదటి మంచి అలవాటు సమయపాలన. సూర్యోదయం కన్నా పూర్వమే లేచి వ్యాయామం చేయాలి. భారతీయ భోజనం చేయాలి. సజ్జలు, రాగులు, జొన్నలు, ఆరికలు లేదా తక్కువ పోలిష్ చేసిన బియ్యం ఆహారంలో భాగంగా చేసుకోవాలి." అని సూచించారు. ట్రస్ట్ స్థాపించి ఆగస్టు నాటికి 25 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆయన తన శుభాకాంక్షలను తెలియజేశారు.

అడ్డంకులకు కుంగిపోకూడదు: శ్రీ అట్లూరి అశోక్ అంతకుముందు స్వర్ణ భారత్ ట్రస్ట్ ట్రస్టీ, సైకాలజీ నిపుణులు, ఆంధ్రా విశ్వవిద్యాలయం విశ్రాంత ఆచార్యులు శ్రీ అట్లూరి అశోక్ గారు శిక్షణ పొందుతున్న అభ్యర్థులకు జీవన నైపుణ్యాల (లైఫ్ స్కిల్స్) ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ సంస్థ లో శిక్షణ పొందగలడం మంచి అవకాశమని, సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇక్కడ నేర్పించే కోర్సులన్నీ గౌరవ ప్రదమైన వృత్తిలో స్థిరపడడానికి ఉపయోగపడేవేనని, దేశానికి అవసరమైన కోర్సులని చెప్పారు. జీవితంలో పైకి రావడానికి క్రమశిక్షణ. కష్టపడి పనిచేయడం, పట్టుదల, టీమ్ వర్క్ అవసరమని అన్నారు. చెడు అలవాట్లకు లోనవ్వకుండా ఉండాలన్నారు. ఇవి కాకుండా సివిక్ సెన్స్ ఉండాలని చెప్పారు. వీటన్నింటి ఉపయోగాలను సోదాహరణంగా వివరించారు. జీవితంలో అడ్డంకులు ఎదురవడం సహజమని, వాటికి కుంగిపోకుండా అధిగమించడానికి ప్రయత్నించేవారే జీవితంలో విజయం సాధించగలుగుతారని చెప్పారు. ఎవరితో వారే పోటీ పడాలని, పక్కవారితో పోల్చుకుంటే ఏమీ రాదని అన్నారు. తాబేలు, కుందేలు కథను గుర్తుచేస్తూ ఎవరూకూడా కుందేలులా పనిని మధ్యలో వదిలేయకూడదని, తాబేలులా కొంచెం కొంచెం అయినా నిరంతరం చేస్తూనే ఉండాలని, అప్పుడే విజయం సాధ్యమని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ పరదేశి, సీఈఓ శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం స్వర్ణభారత ట్రస్ట్, విజయవాడ చాప్టర్, ఆత్కూర్ క్యాంపస్ లో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమాల్లో ఎలక్ట్రీషియన్ కోర్సులో 20 మంది, ప్లంబింగ్ (21) సోలార్ ఇన్స్టాలర్ ( 22), కారు మెకానిజం (23), ఎయిర్ కండిషన్ రిపేర్ (24) కంప్యూటర్ కోర్సులు- టాలీ (24), పీజీడిసిఎ (24) , డిటిపి( 23), ఐటి బేసిక్స్( 12) ఫార్మా రంగ శిక్షణలు- కెమిస్ట్ ప్రొడక్షన్ (51), అగ్రి క్లినిక్స్ , అగ్రి బిజినెస్ సెంటర్స్ (22) నర్సింగ్ (16), టైలరింగ్ లో 22 మంది శిక్షణ పొందుతున్నారు.

# కేసీఆర్ కంటే.. రేవంత్ రెడ్డే వెరీ డేంజరస్

మొదటి పేజీ తరువాయి...

మద్దతుగా నిలుస్తున్నారని విమర్శించారు. కేసీఆర్ కంటే.. రేవంత్ రెడ్డి వెరీ డేంజరస్ సీఎం అని వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డితో పాటు మంత్రులు కూడా పేర్లు మార్చుకోవాలని హితవు పలికారు. శ్రీధర్ బాబు.. శ్రీధర్ బాబాగా, భట్టి విక్రమార్క భట్టి అక్రమ్‌గా మార్చుకోవాలని సూచించారు.

**అక్కడే రాజీనామా చేస్తా..**

అంతకుముందు కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. కామారెడ్డిలో శనివారం జరిగింది ట్రైలర్ మాత్రమేనని, అసలు సినిమా ముందుందన్నారు. తనను అడ్డుకోవడానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు చూస్తున్నారని, రేపటి నుంచే గ్రామాల్లోకి వెళ్తా ఎలా అడ్డుకుంటారో చూస్తానన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ఇక్కడ పోటీ చేసి ఓడిపోయినప్పటికీ అభివృద్ధి విషయంలో ఆయనకు స్వాగతం పలుకుతానన్నారు. కాలేజీ భూముల విషయంలో తనపై చేసిన ఆరోపణలను నిరూపించడానికి కాంగ్రెస్ నాయకులు రావాలని, సోమవారం నేనే కలెక్టరేట్‌కు వస్తానన్నారు. అక్కడ కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్లు, ఆర్డీవో, తహసీల్దార్‌లు కూడా ఉంటారన్నారు. వారి సమక్షంలోనే ఆధారాలను తీసుకువచ్చి నిరూపిస్తే స్పీకర్ ఫార్మాట్‌లో రాజీనామా చేస్తానన్నారు.

# ప్రతీ ఎకరాకు నీరందిస్తాం

మొదటి పేజీ తరువాయి...

ఇరు తెలుగు రాష్ట్రాల మధ్య వివాదమే ఉండేది కాదని తెలిపారు. ఒక్క కాళేశ్వరం ప్రాజెక్టు మీదే రూ.1.10 లక్షల కోట్లు ఖర్చు పెట్టారు. మిగిలిన ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేశారు. ఇప్పుడు మిగతా ప్రాజెక్టులకు, భూసేకరణకు తీవ్రంగా నిధుల కొరత ఏర్పడింది. అయినా కఠిన పరిస్థితులు అన్నీ అధిగమించి వచ్చే రెండు, మూడేళ్లలో ప్రాజెక్టులన్నింటినీ పూర్తి చేయాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. రూ.6 వేల కోట్ల అంచనాలతో మొదలుపెట్టిన దేవాదుల ప్రాజెక్టు ఇవాళ రూ.18 వేల కోట్లు అవసరమైన స్థితికి చేరుకున్నది. వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులన్నీ పూర్తి చేస్తాం. తెలంగాణలోని ప్రతీ ఎకరాకు నీరందిస్తామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు.

**రాష్ట్రంలో అత్యధికంగా వరి దిగుబడి**

తెలంగాణ స్వరాష్ట్రంగా ఏర్పడినప్పుడు పరిస్థితి బాగానే ఉండింది. నీళ్లు, నిధులు పుష్కలంగా ఉన్నాయి. పదేళ్ల బీఆర్ఎస్ నేతల స్వార్థ రాజకీయంతో పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కమీషన్ల కోసం ఒకే ఒక్క ప్రాజెక్టు మీద లక్ష కోట్లు ఖర్చుచేసి.. మొత్తం రాష్ట్రంలోని ప్రాజెక్టులన్నీ గాలికి వదిలేశారు. లక్ష కోట్లు ఖర్చు చేసి కట్టిన ప్రాజెక్టు గొప్పది అనుకునేలోపే కుప్పకూలింది. కాళేశ్వరం కింద నీరు ఎత్తిపోయనప్పటికీ రాష్ట్రంలోనే అత్యధికంగా వరి దిగుబడి వస్తోంది. కృష్ణా జలాల తరలింపుపై అసెంబ్లీలో క్లారిటీ ఇచ్చాం. ఉమ్మడి రాష్ట్రంలో, తర్వాత తెలంగాణలో ఏం జరిగిందో సుదీర్ఘంగా చర్చించాం. బీఆర్ఎస్ హయాంలో జరిగిన తప్పులను, పాలకులు చేసిన నిర్లక్ష్యాన్ని ప్రజలకు వివరించాం. కేసీఆర్, హరీష్ రావు తప్పులు చేశారని ప్రజలు గ్రహించారు. అన్ని మొట్టికాయలు వేసేలా మున్సిపల్ ఎన్నికల్లో తీర్పు ఇచ్చారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు.

# జాతీయ శిక్షణ తరగతుల్లో పాల్గొన్న జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్

సీఎం రేవంత్, టీపీసీసీ, ఏపీపీసీసీ అధ్యక్షులు పాల్గొన దృశ్యం






శిక్షణ తరగతుల్లో పాల్గొన్న ధన్వంతి లక్ష్మీ నారాయణ లకావత్‌లి

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22(ప్రభాత ఉదయం):**

వికారాబాద్ లో జాతీయ స్థాయిలో నిర్వహించిన డీసీసీ అధ్యక్షుల ప్రత్యేక శిక్షణ కార్యక్రమంలో జనగామ జిల్లా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ నాయక్ లకావత్ ఆదివారం పాల్గొన్నారు. దేశవ్యాప్తంగా 10 రోజులపాటు నిర్వహిస్తున్న ఈ శిక్షణలో ప్రజా సమస్యలు, పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ వంటి అంశాలపై విస్తృతంగా చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జనగామ జిల్లా మున్సిపల్ ఎన్నికల్లో రెండు మున్సిపాలిటీ స్థానాలను గెలుచుకున్న సందర్భంగా డీసీసీ అధ్యక్షురాలు ధన్వంతి లక్ష్మీ నారాయణ నాయక్ లకావత్ ని అభినదించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, డీసీసీ అధ్యక్షులు జిల్లాల్లో పార్టీకి ప్రధాన ఆధారంగా ఉండాలని, అందరినీ సమన్వయం చేసుకుంటూ పార్టీని ముందుకు నడిపించాలని, ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేయాలని సూచించారు. డీసీసీ అధ్యక్ష పదవి హోదా కాదని, అది ఒక బాధ్యత అని పేర్కొంటూ, కష్టపడి పనిచేసే నాయకత్వానికే భవిష్యత్తు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఈ శిక్షణ ద్వారా గత పోరాటాల నుంచి స్ఫూర్తి పొందుతూ, భవిష్యత్తులో ప్రజల మధ్య మరింత బలంగా పనిచేయడానికి నాయకత్వాన్ని సిద్ధం చేయడం ప్రధాన లక్ష్యమని తెలిపారు.

# ఘనంగా నవ జ్యోతి యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్యామల గంగాధర్ జన్మదిన వేడుకలు


శ్యామల గంగాధర్ కు జన్మ దిన శుభాకాంక్షలు తెలుపుతున్న పాత్రికేయులు అప్పారెడ్డి గూడెం భీమయ్య, మేకల దామోదర్ రెడ్డి, యూత్ క్లబ్ సభ్యులు


నవ జ్యోతి యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శ్యామల గంగాధర్ కు జన్మ దిన శుభాకాంక్షలు తెలుపుతున్న అప్పారెడ్డి గూడెం మహేందర్, అప్పారెడ్డి గూడెం రాజు (రవి) లు


శ్యామల గంగాధర్ కు జన్మ దిన శుభాకాంక్షలు తెలుపుతున్న అప్పారెడ్డి గూడెం బ్రదర్స్

**బుద్వేల్, ఫిబ్రవరి 22 (ప్రభాత ఉదయం)**

నవ జ్యోతి యూత్ క్లబ్ ప్రధాన కార్యదర్శి, యువ నాయకుడు శ్యామల గంగాధర్ జన్మదిన వేడుకలు ఆదివారం సాయంత్రం యూత్ క్లబ్ ఆదరణలో ఘనంగా జరిగాయి. స్నేహితులు, కుటుంబ సభ్యులు, బంధువులు, నవజ్యోతి యూత్ క్లబ్ సభ్యులు శ్యామల గంగాధర్ చేత కేక్ కట్ చేయించి శాలువాలతో సన్మానించారు. స్నేహశీలి, సహృదయుడు శ్యామల గంగాధర్ అని కొనియాడారు. జన్మదిన వేడుకలలో తెలంగాణ రాష్ట్ర యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీ యూ డబ్ల్యూ జె) రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు అప్పారెడ్డి గూడెం భీమయ్య, రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మేకల దామోదర్ రెడ్డి, నవజ్యోతి యూత్ క్లబ్ అధ్యక్షులు మంగళారం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు పి రవీందర్, మంగళారం కార్తీక్, సాయి సందీప్, డి నరసింహ రాజు, వీర్లపల్లి నవీన్ కుమార్, అప్పారెడ్డి గూడెం మహేందర్, అప్పారెడ్డి గూడెం రాజు తో పాటు పెద్ద సంఖ్యలో యువకులు పాల్గొన్నారు.






గ్రాడ్యుయేషన్ డే లో విద్యార్థులు, అతిథులు.. సర్టిఫికెట్ తీసుకున్న సంతోషంలో చిన్నారి.. ఫస్ట్ స్టెప్ ఇంటర్నేషనల్ ప్రైమరీ స్కూల్ వ్యవస్థాపక అధ్యక్షులు బత్తుల పాల్.. కోలాటం ఆడుతున్న బాలిక.. విద్యార్థుల నృత్య ప్రదర్శన

# ఘనంగా ఫస్ట్ స్టెప్ ఇంటర్నేషనల్ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవం


**బుద్వేల్, ఫిబ్రవరి 22 (ప్రభాత ఉదయం)**

పుప్పాలగూడ లో గల ఫస్ట్ స్టెప్ ఇంటర్నేషనల్ ప్రైమరీ స్కూల్ వార్షికోత్సవం శనివారం రాత్రి ఘనంగా జరిగింది. పీ పీ - 2 విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సెర్మనీ నిర్వహించి సర్టిఫికెట్ లు అందచేశారు. వివిధ పోటీలలో గెలుపొందిన వారికి మెడల్స్ బహూకరించారు. చిన్నారుల ఆట పాటలు తల్లి తండ్రులను, చూపరులను ఎంత గానో ఆకట్టుకున్నాయి. వార్షికోత్సవ వేడుకలను పాఠశాల వ్యవస్థాపకులు బత్తుల పాల్ అమెరికా నుంచి వర్చువల్ విధానంలో పర్యవేక్షించారు. విద్యార్థుల ను అభినందించారు. 2027 లో నూతన విధానంలో విద్యా బోధన చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ లు డి శాంతి రాజ్, బి రవీందర్, ముఖ్య అతిథిలు బెంజిమెన్ పాల్, ఎస్తేర్ పాల్, ప్రిన్సిపాల్ కె సబిత , తదితరులు పాల్గొన్నారు.

# అనుమానస్పద స్థితిలో ఓ యువకుడు మృతి

**బుద్వేల్, ఫిబ్రవరి 22 (ప్రభాత ఉదయం)**

కాలిన గాయాలతో హిమాయత్ సాగర్ సమీపంలోని నిర్మానుష్య ప్రదేశంలో అనుమాన స్పద స్థితిలో ఓ యువకుడు మరణించాడు. పెళ్లి సంబంధం కుదిరి మరో రెండు మూడు నెలల్లో వివాహం కావాల్సిన యువకుడు అనుమానస్పద స్థితిలో మరణించడంతో ఆ కుటుంబం తల్లడిల్లిపోతుంది. ఈ సంఘటన పై పోలీసులు పూర్తి స్థాయిలో విచారణ చేసి దోషులను కఠినంగా శిక్షించాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు. రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ ఎం ముత్తు యాదవ్ కథనం ప్రకారం వివరాలు ఈ విదంగా ఉన్నాయి... టోలిచౌకి ప్రాంతానికి చెందిన మహ్మద్ ఆక్బర్ కన్ స్ట్రక్షన్ వ్యాపారం చేస్తుంటాడు. అతని కుమారుడు మహ్మద్ ఆమేర్ (27) అతనికి సహకారిగా ఆ పనులను చూసుకుంటాడు. అతనికి వివాహ సంబంధం కుదిరింది. మరో రెండు మూడు నెలలలో పెండ్లి కావాల్సి ఉంది. శనివారం మహ్మద్ ఆమేర్ ద్విచక్ర వాహనం హిమాయత్సాగర్ సమీపంలోని నిర్మాణుష్య ప్రాం తంలో రోడ్డు పక్కన పార్కు చేసి ఉండటంతో కుటుంబ సభ్యులు తెలుసుకుని అతని కోసం వెతికారు. ఫలితం కనిపించకపోవడంతో శనివారం రాత్రి 10:30 గంటల సమయంలో తమ కుమారుడు కనిపిం చడం లేదంటు ఆమేర్ తండ్రి మహ్మద్ అక్బర్ రాజేంద్రనగర్ పోలీసులకు


హిమాయత్ సాగర్ వద్ద పార్కు చేసిన ద్వి చక్ర వాహనం



మహ్మద్ ఆమేర్

ఫిర్యాదు చేశారు. మిస్సింగ్ కేసు నమోదు చేసుకున్న పోలీసులు కనిపించకుండ పోయిన ఆమేర్ కోసం గాలిస్తుండగా, అర్ధరాత్రి 3 గంటల ప్రాంతంలో ద్విచక్ర వాహనం నిలిపిన కొద్ది దూరంలో ఆమెర్ మృతదేహం కనిపించింది. కాలిన స్థితిలో మృతదేహం ఉంది. ఆమేర్ కుటుంబ సభ్యులు, బంధువులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించి అది మహ్మద్ ఆమేర్ మృతదేహం గా గుర్తించారు. ఆమేర్ మరణానికి గల కారణాలను తెలుసుకోవాలన్నారు. ఎవరైన హత్య చేసి ఉంటే వారి వివరాలను సేకరించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అతనితో ఎవరెవరు మాట్లాడేవారు, వారి వివరాలు తీసుకుంటే పూర్తి వివరాలు తెలుస్తాయని పోలీసులకు సూచించారు. ద్విచక్ర వాహనానికి పెట్రోల్ బాటిల్ తగిలించుకుని. మహ్మద్ ఆమేర్ మృతదేహం లభ్యం అయిన తర్వాత సమీపంలోని సీసీ పుటేజీలను పరిశీలిస్తే ఆయన నడిపించిన ద్విచక్ర వాహనానికి పెట్రోల్ బాటిల్ తగిలించుకుని వచ్చినట్లు తెలుస్తుందని పోలీసులు తెలి పారు. దాన్ని బట్టి ఆమేర్ ఆత్మహత్య కు పాల్పడ్డడా అనే కోణంలో కూడా పోలీసులు విచారణ చేస్తున్నామన్నారు. మహ్మద్ ఆమేర్ ఒంటిపై ఎలాంటి గాయాలు లేవని తెలిపారు.

**మూడు బృందాలతో దర్యాప్తు చేస్తున్నాం రాజేంద్రనగర్ ఏసీపీ తుల శ్రీనివాస్**

మహ్మద్ ఆమేర్ కాలిన స్థితిలో మరణించి ఉన్నట్లు కనుగొన్నాం. కనిపించకుండాపోయిన ఆ యువకుడు తన ద్విచక్ర వాహనం ను హిమాయత్ సాగర్ సమీపంలో ఎందుకు పార్కు చేశాడు... ఎలా మరణిం చాడు అనే విషయాలపై పూర్తి స్థాయి విచారణ చేస్తున్నాం. అందుకోసం మూడు పోలీసు బృందాలను ఏర్పాటు చేశాం. పోస్టుమార్గం నివేదిక ఆధారంగా పూర్తి వివరాలు తెలిసే అవకాశం ఉంది. రాజేంద్రనగర్ ఇన్స్పెక్టర్ ఎం ముత్తు యాదవ్ ఆధ్వర్యంలో ఈ కేసు దర్యాప్తు కొనసాగుతుందన్నారు.

# ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమం వీక్షించిన రాజేంద్రనగర్ బిజెపి నాయకులు


**రాజేంద్రనగర్,ఫిబ్రవరి22(ప్రభాత ఉదయం)**

ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని రాజేంద్రనగర్ బిజెపి నాయకులు ఆదివారం వీక్షించారు. సర్కిల్ పరిధిలోని అత్తాపూర్, హైదర్ గూడ , మైలార్దేవ్పల్లి డివిజన్ల బిజెపి నాయకులు మోడీ సందేశాన్ని వీక్షించారు. ప్రధాని మోడీ దేశ ప్రజలకు దగ్గర అవుతున్నారని బీజేపీ మైలార్ దేవ్ పల్లి డివిజన్ అధ్యక్షులు సూరెడ్డి వినయ్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమాన్ని కాటేదాన్లో గుడూరి అంజి నివాసంలో నిర్వహించారు. మైలార్ దేవ్ పల్లి డివిజన్కు మన్ కీబాత్ ఇన్చార్జ్ గా గుడూరి అంజి వ్యవహరిస్తున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ...ప్రధాని సందేశాలు ప్రతి భారతీయునికి ప్రేరణనిస్తాయని తెలిపారు. ప్రసారమైన మన్ కీ బాత్ కార్యక్రమంలో నరేంద్రమోడీ పలు ముఖ్య విషయాలపై దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడటం ఉపయోగకరమన్నారు. ప్రపంచ దేశాలు భారతదేశం సాధిస్తున్న సాంకేతిక అభివృద్ధిని ప్రశంసిస్తున్నాయని తెలిపారు. ఏఐ ద్వారా వ్యవసాయం,పశుసంవర్ధక రంగం,భారతీయ ప్రాచీన జ్ఞానాన్ని సంరక్షించే పనులు జరుగుతున్నాయని వివరించారు. ఆన్లైన్ మోసాలు,డిజిటల్ అరెస్ట్ వంటి మోసాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అనుమానాస్పద ఫోన్ కాల్స్,మెసేజులకు స్పందించకూడదని హెచ్చరించారు. భారతీయ క్రీడాకారులు అంతర్జాతీయ స్థాయిలో మంచి ప్రతిభ కనబరుస్తున్నారని అభినందించారు. అలాగే దేశ సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణపై దృష్టి పెట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ ఎస్సీ మోర్చా కన్వీనర్ జోగు రవికుమార్,వెంకట్రమణ గుప్తా,బొమ్మ రాజు నరసింహ,వై.నర్సిరెడ్డి,జోగు ప్రేమ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**అత్తాపూర్, హైదర్ గూడ లలో...**

అత్తాపూర్, హైదర్ గూడ డివిజన్ లలో ఆయా డివిజన్లో బిజెపి నాయకులు ప్రధాని నరేంద్ర మోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని తిలకించారు. హైదర్గూడా డివిజన్ లో ఎస్ విజయ్ కుమార్, ఎస్ వెంకటేష్, బిజెపి మహిళా మోర్చా జిల్లా కార్యదర్శి మేకల వనిత రెడ్డి లో మోడీ మన్ కీబాత్ కార్యక్రమాన్ని వీక్షించారు.




రాజేంద్రనగర్ లోని గ్రేప్ రీసెర్చ్ స్టేషన్ లో రికార్డు అసిస్టెంట్ గా పనిచేస్తు కొంతకాలం క్రితం మరణించిన కోరని మురళీక్రిష్ణ కుటుంబ సభ్యులకు ఉద్యాన వర్శిటీ బోధనేతర ఉద్యోగుల సంఘ ం తరపున రూ.20,516 లను అందజేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు పోతురాజు యాదయ్య, ప్రధాన కార్యదర్శి చెంచు రామయ్య. ఉపాధ్యక్షులు కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ రజనీకాంత్ తదితరులు ఉన్నారు.

- బుద్వేల్, ప్రభాత ఉదయం

బవానీకాలనీ ఉమా రామలింగేశ్వర స్వామీ దేవాలయం ఆవరణలో నవ గ్రహాలు, శ్రీ కాల భైరవ ప్రతిష్ట కార్యక్రమాలను భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శ్రీ వైద్యుల కార్తీక్ శర్మ ఆధ్వర్యంలో పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉమా రామలింగేశ్వర స్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఎ సత్యనారాయణరెడ్డి, పి. నీలకంఠం, ఎం క్రిష్ణాయాదవ్, సి.బాల్రాజ్, టి అశోక్ కుమార్, టీ రవి పటేల్, పి.హరినాథ్, పి ప్రదీప్, సి మోహన్ బాబు, పి.నర్సింగ్, సతీశ్ లు పాల్గొన్నారు.



- బుద్వేల్, ప్రభాత ఉదయం



డ్రైనేజీ సమస్యపై ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను సన్మానిస్తున్న బుద్వేల్ దొబ్బిఘాట్ కాలనీ బస్తివాసులు

# ప్రజల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నాం: ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

## బుద్వేల్ బస్తి ప్రజల సమస్యలను సత్వరమే పరిష్కరిస్తాం

**రాజేంద్రనగర్, ఫిబ్రవరి 22 (ప్రభాత ఉదయం)**

రాజేంద్రనగర్ బుద్వేల్ దోపి ఘాట్ వెనుక గల బస్తి ప్రజలు డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను ఆదివారం కలిసి వినతి పత్రం అందజేశారు. గతంలో జనాభా కనుగుణంగా ఏర్పాటుచేసిన డ్రైనేజీ పైప్ లైన్ ప్రస్తుత జనాభాకు సరిపోవటం లేదని దీంతో రోడ్డుపై డ్రైనేజీ పొంగిపొర్లుతుందని ప్రజలు తీవ్ర ఇబ్బందుల గురవుతున్నారని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్కు కాలనీవాసులు వివరించారు. బస్తీలో డ్రైనేజ్ వ్యవస్థ సరిగా లేకపోవడం వర్షాకాలంలో మా పరిస్థితి మరింత దారుణంగా మారి ఇళ్లల్లోకి వర్షపు నీరు వస్తుంది ,దీనివల్ల మేము తీవ్ర ఇబ్బందులకు ఎదుర్కొంటున్నామన్నారు. ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు వినతి పత్రం అందజేసిన వారిలో జి శ్రీనివాస్ రెడ్డి, సతీష్, నరేందర్ , కాలనీవాసులు పాల్గొన్నారు.



రవికాంత్ గౌడ్, దీపిక కుమార్తె వాంగ్మయి ని ఆశీర్వదిస్తున్న వివిధ పార్టీల నాయకులు

# ఘనంగా వాంగ్మయి జన్మదిన వేడుకలు

**బుద్వేల్, ఫిబ్రవరి 22 (ప్రభాత ఉదయం)**

గౌడ సంఘం రాష్ట్ర నాయకులు తొలుకంటి ప్రేందాస్ గౌడ్, సుజాత ల కుమారుడు తోలుకంటి రవికాంత్ గౌడ్ , దీపికల కుమార్తె వాంగ్మయి మొదటి జన్మదిన వేడుకలు ఆదివారం రాత్రి దుర్గా నగర్ లోని దుర్గా కన్వెన్షన్ లో కన్నుల పండుగగా జరిగాయి. రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్ పాల్గొని వాంగ్మయి ని ఆశీర్వదించి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు . కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు , కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరైనారు



# అలంపూర్ ఆలయాలను దర్శించుకున్న కేంద్ర మంత్రి కుమారస్వామి


కేంద్రమంత్రి కుమారస్వామి ని ఆలయంలోకి స్వాగతిస్తున్న కలెక్టర్ సంతోష్


ఆలయంలో కేంద్రమంత్రి దంపతులు


బాల బ్రహ్మేశ్వర స్వామికి పూజలు చేస్తున్న కేంద్రమంత్రి దంపతులు


కేంద్ర మంత్రి కుమారస్వామికి జ్ఞాపిక అందజేస్తున్న కలెక్టర్ సంతోష్. చిత్రంలో ఎమ్మెల్యే కృష్ణమోహన్ రెడ్డి

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22(ప్రభాత ఉదయం)**

కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్. డి. కుమారస్వామి దంపతులు ఆదివారం అలంపూర్ ఆలయాలను సందర్శించారు. అలంపూర్ లోని హరిత హోటల్ వద్ద గద్వాల, అలంపూర్ ఎమ్మెల్యేలు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, తదితరులు మంత్రి కుమారస్వామిని శాలువాలతో సన్మానించి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి పోలీసుల గౌరవ వందనం స్వీకరించి, అక్కడి నుంచి నేరుగా శ్రీ బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయానికి చేరుకున్నారు. కేంద్ర మంత్రి కుమారస్వామి దంపతులకు అర్చకులు మేల తాళాలతో పూర్ణకుంభ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి దంపతులు ఆలయంలో వినాయకుని దర్శించుకుని స్వామివారికి అభిషేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ జోగులాంబ అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు కేంద్ర మంత్రి కుమారస్వామి దంపతులకు వేద ఆశీర్వచనం చేసి, శేష వస్త్రంతో సన్మానించారు. స్వామి, అమ్మవారి చిత్రపటాలను, ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి కుమారస్వామి మాట్లాడుతూ అలంపూర్ ఆలయాల దర్శనానికి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు. జోగులాంబ అమ్మవారి అనుగ్రహంతో అలంపూర్ ఆలయాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానన్నారు. కర్ణాటక రాష్ట్రం నుంచి అలంపూర్ కు పెద్ద సంఖ్యలో భక్తులు దర్శనానికి వస్తుండడంతో రవాణా సౌకర్యాలు మెరుగుపడేలా చూస్తామన్నారు. ఆలయానికి మొదటిసారి రావడం జరిగిందని, అమ్మవారి దర్శనానికి మరోసారి వస్తామని పేర్కొన్నారు. మంత్రి పర్యటన నేపథ్యంలో పోలీసులు పటిష్ట బందోబస్తు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గద్వాల, అలంపూర్ శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, విజయుడు, జిల్లా కలెక్టర్ బి. ఎం. సంతోష్, ఎస్పీ శ్రీనివాసరావు, డీఎస్పీ మొగిలయ్య, ఆర్డీవో శ్రీనివాసరావు, ఆలయ ఈవో దీప్తి, మున్సిపల్ కమిషనర్ శంకర్, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా నారదమునీశ్వర స్వామి రథోత్సవం






**మక్తల్, ఫిబ్రవరి 22(ప్రభాత ఉదయం)**

కర్ణాటక రాష్ట్రం రాయిచూరు జిల్లా బూడిదపాడు గ్రామ సమీపంలోగల కృష్ణానదీ మధ్యన వెలిసిన నారదమునీశ్వర స్వామి రథోత్సవం ఆదివారం కన్నుల పండువగా కొనసాగింది. ఆదివారం ఉదయం స్వామి వారికి రుద్రాభిషేకం సాయంత్రం రథోత్సవం కార్యక్రమాలు జరిగాయి. సందర్భంగా గురు పీఠాధిపతులు ఉరవకొండ చెన్న బసవేశ్వర స్వామి మరియు రాయచూరు శాంతమల్ల శివాచారి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. అనంతరం దేవస్థానంలో భక్తులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఉత్సవానికి తెలంగాణ, కర్ణాటక జిల్లాల నుంచి పెద్దసంఖ్యలో భక్తులు తరలివచ్చారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కర్ణాటక పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు.

**ప్రకృతి బిడ్డ నారదగడ్డ.**

పచ్చని భూదేవి నడుముకి తళతళమెరిసే జల ఒడ్డాణం చుట్టినట్టు ఉంటుంది ఆ ప్రాంతం! కష్ణమ్మ రెండు పాయలుగా చీలి వినమ్రంగా పక్కకు తప్పుకొని భగవంతుడికి దారిచ్చినట్టుగా కనపడుతుంది ఆ దశ్యం! ఇదేదో దివిసీమ దశకాదు.. మన తెలంగాణ ఇంకా మాట్లాడితే మహబూబ్‌నగర్‌జిల్లా మహద్భాగ్యం! ఇవ్వాల్టి డిస్కవరీ తెలంగాణకు దొరికిన ఆ భాగ్యమే నారదగడ్డ...

అటు కర్ణాటక, ఇటు తెలంగాణ సరిహద్దుల్లో... ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా మక్తల్ మండలంలోని ముస్లాయపల్లి సమీపంలో కష్ణానది రెండు పాయల మధ్య ప్రశాంత వాతావరణంలో కొలువై ఉన్నది నారదగడ్డ! నాలుగు వందల సంవత్సరాల కిందట నారద మునీశ్వరుడు తన శాప విముక్తి కోసం ఇక్కడికి వచ్చి తపస్సు చేయడం వల్లే ఈ ప్రాంతానికి నారదగడ్డ అనే పేరు వచ్చిందనే కథ ప్రాచుర్యంలో ఉన్నది. అంతేగాక ఇక్కడ నారదుడు లింగాకారంలో కొలువు దీరినట్లు కూడా వాడుకలో ఉన్నది. ఆ తర్వాత చెన్నబసవేశ్వరుడు అనే మునీశ్వరుడు సజీవ సమాధి కావడంతో ఆ ప్రాంతం నారదగడ్డ శ్రీ చెన్నబసవేశ్వరస్వామి ఆలయంగా విరాజిల్లుతోంది. ఏడాది పొడవునా ప్రతి సోమవారం, ప్రతి అమావాస్యకు భక్తులు పుట్టిలో వచ్చి స్వామివారిని దర్శించుకొని వెళ్తుంటారు. అంతేకాదు ప్రతి ఏడాది ఇక్కడ జాతర ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తుంటారు.

**పురాణ కథ.......!!!**

శ్రీశైలం అడవుల్లోని కాలభైరవ పట్టణానికి చెందిన శ్రీ చెన్నబసవేశ్వరస్వామి అనే మునీశ్వరుడు అక్కడి నుంచి మొదటగా అలంపూర్ జోగులాంబను దర్శనం చేసుకుని అనంతరం తన ప్రయాణంలో జూరాల దగ్గరున్న పెద్దచింతరేవుల ఆంజనేయస్వామిని దర్శనం చేసుకున్నాడట. ఆ సందర్భంలో ఆయన సాక్షాత్తు ఆంజనేయస్వామితో మాట్లాడినట్లు ఇక్కడి ప్రజలు కథలుగా చెప్పుకుంటుంటారు. అయితే అక్కడి నుంచి ప్రశాంత జీవనం కోసం నారదగడ్డకు చేరుకునే క్రమంలో కష్ణానది మధ్యలో ఉన్న గడ్డకు వెళ్లేందుకు ఒడ్డున ఉన్న పుట్టి నడిపేవారిని నారదగడ్డకు చేర్చమని అడిగాడట. దానికి వాళ్లు నిరాకరించడంతో మూడు రోజుల పాటు ఆయన అక్కడే ఆగిపోయినట్లు చరిత్రకారులు చెబుతున్నారు. అయితే తన వెంట తెచ్చుకున్న గొంగళిని కష్ణానదిలోకి విడిచి అదే గొంగళిపై ప్రయాణం చేసి నారదగడ్డకు చేరుకున్నట్లు పూర్వీకుల కథనం.

ఇలా చేరుకున్న ఆ మునీశ్వరస్వామి ఈ ఆలయంలో 41 రోజుల పాటు తపస్సు కొనసాగిస్తానని అప్పటి వరకు తనకు ఎవరూ తపోభంగం కలిగించరాదని అక్కడి వారిని ఆయన ఆజ్ఞాపించాడట. అయితే ఆలయ పూజారులు 11 రోజులకే ఆలయాన్ని తెరిచి చూడగా శ్రీ చెన్నబసవేశ్వరస్వామి అప్పటికే ఆలయంలో సమాధైన విషయాన్ని గమనించి అప్పటి నుంచి ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ వస్తున్నారని పూర్వీకులు చెబుతుంటారు. నాటినుంచి స్వామివారిని శ్రీ నారదగడ్డ చెన్నబసవేశ్వరస్వామిగా కొలుస్తూ వస్తున్నారు. పక్కనే లింగాకారంలో కొలువు దీరిన నారదుడి ఆలయం, మరో పక్కన శ్రీ చెన్నబసవేశ్వర స్వామి సమాధి అయిన ఆలయాలు ఉన్నాయి. భక్తుల సౌకర్యార్థం సత్రాలు కూడా వెలిశాయి.

**తప్పని పుట్టి ప్రయాణం**

ఇందిరా ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టు నిర్మాణానికి పూర్వం కష్ణానదిలో నీరు తక్కువగా ఉన్న సమయంలో భక్తులు ఎడ్ల బండ్లపై నారదగడ్డకు చేరుకొని ఉత్సవాల్లో పాల్గొనేవారు. ప్రాజెక్టు నిర్మాణంతో ఏడాది మొత్తం కూడా నారదగడ్డ చుట్టూ నీరు పారుతూంటుంది. దీంతో అటు కర్ణాటక నుంచి వచ్చే భక్తులు, ఇటు తెలంగాణ నుంచి వచ్చే భక్తులు ఒడ్డు వరకు చేరుకొని అక్కడ ఉండే పుట్టీల్లో 20 నిమిషాలు ప్రయాణం చేసి నారదగడ్డకు చేరుకుంటున్నారు.

**జాతర ఉత్సవాలు...**

ప్రతి ఏడాది మహాశివరాత్రి తర్వాత వచ్చే పంచమి తిథి నుంచి పౌర్ణమి వరకు ఉత్సవాలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. స్వామివారికి పల్లకీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించడంతో పాటు రథోత్సవాన్ని అత్యంత ఘనంగా నిర్వహిస్తారు. అదే విధంగా లంకాదహనం, డోలారోహణ ఉత్సవాలను నిర్వహించి పౌర్ణమిరోజు కామదహనంతో ఉత్సవాలను ముగింపజేస్తారు.

**ఇక్కడి గొంగళ్లకు యమాక్రేజు....!!**


నారద మునీశ్వరుడు గొంగళిపై కష్ణానదిలో ప్రయాణించినట్లు స్థానికులు చెబుతుండటంతో ఉత్సవాలకు వచ్చే భక్తులు, ఉత్సవాల్లో విక్రయించే గొంగళ్లను కొనేందుకు అమితాసక్తి కనబరుస్తుంటారు. ప్రతి ఏడాది జరిగే జాతర ఉత్సవాల సందర్భంగా కర్నూలు, అనంతపూర్, హైదరాబాద్‌తో పాటు కర్ణాటకలోని రాయచూరు వ్యాపారులు ప్రత్యేకంగా రూపొందించిన గొంగళ్లను ఇక్కడికి తీసుకు వచ్చి విక్రయిస్తుంటారు.

**రెండు రాష్ట్రాల మధ్య నలుగుతూ..**

కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలకు నట్టనడమ ఉన్న ఈ ఆలయాన్ని ఏ పాలకులూ పట్టించుకోకపోవడంతో పెద్దగా అభివద్ధికి నోచుకోలేదనే చెప్పాలి. 2011లో ఆలయానికి కరెంట్ సౌకర్యం కల్పించారు. అటు కర్ణాటక భక్తులు, ఇటు తెలంగాణ భక్తులు ఎవరికైనా ఈ ఆలయ సందర్శనకు పుట్టీలే ఏకైక మార్గం. నీటి ఉధతి ఎక్కువగా ఉన్నప్పుడు ఒక్కోసారి ప్రమాదాలూ జరుగుతుంటాయ్. అయినా రెండు రాష్ట్రాల పాలకులు గాని, అధికారులు గానీ ఏ మాత్రం పట్టించుకోవడం లేదన్న విమర్శలు ఉన్నాయి...

**మార్గం....**

నారదగడ్డకు వెళ్లాలంటే రెండు మార్గాలున్నాయి. రాయచూర్ జిల్లా బూడిదపాడు గ్రామానికి చేరుకోవాలి అక్కడి నుంచి పుట్టి మార్గం గుండా నారదగడ్డకు చేరుకోవాలి. అదే విధంగా మక్తల్ నుంచి ముస్లాయపల్లి 22 కిలోమీటర్లు ప్రయాణం! మక్తల్ నుంచి ముస్లాయపల్లికి వెళ్లేందుకు బస్సు సౌకర్యం, ప్రైవేటు వాహనాల సదుపాయం ఉన్నది. అక్కడి నుంచి పుట్టిలో నారదగడ్డకు చేరుకోవచ్చు. పుట్టి యజమానులు అవతలి ఒడ్డుకు వెళ్లి తిరిగి ఇవతలి ఒడ్డుకు వచ్చేందుకు ఒక్కొక్కరికి రూ.50 చార్జి వసూలు చేస్తుంటారు. ముస్లాయపల్లికి చెందిన పలువురు ఒక వైపు చేపల వేట కొనసాగిస్తూనే అప్పుడప్పుడు వచ్చే భక్తులను పుట్టిలో ఇటు నుంచి అటు తిరిగి అటు నుంచి ఇటు తీసుకొస్తూ ఆ వచ్చే డబ్బులతో జీవనం కొనసాగిస్తుంటారు.



## 18 సంవత్సరాల నుండి ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

### కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాకినేని యాక నారాయణ(వినోద్)

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 22 (ప్రభాత ఉదయం)**

18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాకినేని యాక నారాయణ (వినోద్) అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపిసిసి ఉపాధ్యక్షులు బండి రమేష్ ఆదేశాల మేరకు వసంత నగర్ డివిజన్ పరిధిలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాకినేని యాక నారాయణ (వినోద్), విజయలక్ష్మి ఆధ్వర్యంలో ధర్మారెడ్డి కాలనీ ఫేస్ టు శ్రీ గణపతి కళ్యాణ మండపంలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ధర్మారెడ్డి కాలనీ ఫేస్ టు, కాలనీ ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, సెక్రటరీ దయాకర్ గుప్తా, ఈసీ మెంబర్ శివప్రసాద్, ప్రభు ప్రభు, రవితేజ తదితరులు పాల్గొన్నారు.



## ది చెన్నై సిల్క్ వెడ్డింగ్ సిల్క్ ఫెస్టివల్ ప్రారంభం

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 22 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గం వై జంక్షన్ లో గల ది చెన్నై సిల్క్స్ లో ముహూర్త సీజన్ పురస్కరించుకుని వెడ్డింగ్ సిల్క్ ఫెస్టివల్ ను స్టేట్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ జిట్టా రమ్యకృష్ణ సునీల్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ప్రముకులచే కొత్త సిల్క్ బ్రైడల్ సెక్షన్, సరి కొత్త ఆఫర్స్ ప్రారంబించారు. దీనిలో భాగంగా వెడ్డింగ్ కొనుగోలు పై ప్రత్యేక గిఫ్ట్ వోచర్ అందిస్తున్నట్లు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏజీఎం మహేష్, మేనేజర్ నాగేందర్, త్యాగరాజు తెలిపారు.



## ఇసుక ట్రాక్టర్ పట్టివేత

**కేటిదొడ్డి, ఫిబ్రవరి 22 (ప్రభాత ఉదయం)**

ఎలాంటి అనుమతులు లేకుండా కర్ణాటక నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న ట్రాక్టర్ ను ఆదివారం కేటిదొడ్డి పోలీసులు పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ పి.శ్రీనివాసులు తెలిపారు. చింతలకుంటకు అక్రమంగా ఇసుకను తరలిస్తున్న క్రమంలో పోలీసులు ట్రాక్టర్ ను స్వాధీనం చేసుకుని, ట్రాక్టర్ డ్రైవర్ , ఓనర్ ల పై కేసు నమోదు చేశారు.




## కాలనీ ప్రజలకు ఆరోగ్య భరోసా

### బాలాజీ నగర్‌లో వాసవి క్లినిక్ ఆవిష్కరణ

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 23 (ప్రభాత ఉదయం)**

కూకట్ పల్లి నియోజకవర్గం బాలాజీ నగర్ హౌసింగ్ బోర్డు కాలనీలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలనే ఉద్దేశంతో నూతనంగా నిర్మించిన వాసవి క్లినిక్ ను ఆదివారం ఘనంగా ప్రారంభించారు. కాలనీ అధ్యక్షులు సాధు ప్రతాప్ రెడ్డి ఈ క్లినిక్‌ను ప్రారంభించి, వైద్య సేవలు ప్రజలకు మరింత అందుబాటులోకి రావడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కాలనీలో రోజురోజుకూ జనాభా పెరుగుతున్న నేపథ్యంలో సమీపంలోనే వైద్య సదుపాయం ఉండటం ఎంతో అవసరమని తెలిపారు. ముఖ్యంగా అత్యవసర సమయాల్లో ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన ఇబ్బందులు తగ్గుతాయని అన్నారు. ప్రజల ఆరోగ్యం కాపాడటంలో వైద్యుల పాత్ర అత్యంత కీలకమని ఆయన పేర్కొన్నారు. డా. ఎ. హరితేజ (జనరల్ ఫిజిషియన్) మరియు డా. జె. గౌతమి (హోమియోపతి ఫిజిషియన్) ఆధ్వర్యంలో ఈ క్లినిక్‌లో సమగ్ర వైద్య సేవలు అందించనున్నట్లు తెలిపారు. సాధారణ వైద్య పరీక్షలు, దీర్ఘకాలిక వ్యాధుల చికిత్స, హోమియోపతి సేవలు అందుబాటులో ఉంటాయని వివరించారు. ప్రజలకు విశ్వసనీయమైన, సానుకూల వాతావరణంలో సేవలు అందించడం తమ లక్ష్యమని వైద్యులు తెలిపారు. హౌసింగ్ బోర్డు కాలనీ ప్రజలకు సేవ చేయాలనే సంకల్పంతో ముందుకు వచ్చిన వైద్యులను కాలనీ అధ్యక్షులు ప్రత్యేకంగా అభినందించారు. సమాజానికి అవసరమైన సేవలను అందించడంలో వైద్యుల ముందడుగు ప్రశంసనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వైస్ ప్రెసిడెంట్ చంద్రరెడ్డి, బలునాయక్, జనరల్ సెక్రటరీ రామరాజు, ట్రెజరర్ ఉదయ్ కుమార్, జాయింట్ సెక్రటరీ సిద్ధా రెడ్డి, అలాగే కాలనీ పెద్దలు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లోని ప్రముఖ వేదికలో ఘనంగా నిశ్చితార్థ వేడుకలు

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 22 (ప్రభాత ఉదయం)**

నగరంలోని జల విహార్ ఫంక్షన్ హాల్, నెక్లెస్ రోడ్ లో అయ్యప్ప సొసైటీ రాజు కుమారుడి నిశ్చితార్థ వేడుక శుభకర వాతావరణంలో, కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ వేడుకలో ఆనందోత్సాహాలు వెల్లివిరిసాయి. ఈ కార్యక్రమానికి రామకృష్ణ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు జనంపల్లి పురంధర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించారు. కమిటీ సభ్యులు సూర్యనారాయణ, జి. ప్రసాద్, కుమార్, శ్రీధర్ రావు, డాక్టర్ శ్రీనివాస్ దంపతులు, రమేష్ తదితరులు కార్యక్రమంలో పాల్గొని కాబోయే వధూవరులను దీవించారు. ఈ సందర్భంగా జనంపల్లి పురేందర్ రెడ్డి మాట్లాడుతూ రాజు కుటుంబానికి హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. నూతన వధూవరులు ఆయురారోగ్యాలతో, ఆనందసంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా ఆశీర్వదిస్తూ అక్షింతలు వేశారు. సాంప్రదాయబద్ధంగా జరిగిన ఈ నిశ్చితార్థ వేడుకలో అతిథులందరూ సంతోషం వ్యక్తం చేస్తూ, కొత్త జీవితాన్ని ఆరంభించబోతున్న జంటకు శుభాకాంక్షలు తెలిపారు. రాజు కుటుంబ సభ్యులు కార్యక్రమాన్ని అద్భుతంగా నిర్వహించగా, హాజరైన వారందరూ వేడుకను ఆనందంగా ఆస్వాదించారు.

# ఎంట్రెన్స్ పేపర్ తారుమారు


**ఒక పేపర్ బదులు మరో పేపర్ రావడంతో కంగుతిన్న అధికారులు**

**ఆలస్యంగా ఎంట్రెన్స్ పరీక్ష**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22(ప్రభాత ఉదయం)**



2026-2027 విద్యా సంవత్సరానికి ఎస్సీ, ఎస్టీ, బీసి, జనరల్ గురుకులాల్లో 5వ తరగతిలో6 నుంచి 9 వ తరగతుల వరకు మిగిలిన ఖాళీ సీట్ల భర్తికి తెలంగాణ గురుకుల కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ లో భాగంగా ఆదివారం ధరూర్ మండలం ర్యాలంపాడు గురుకుల పాఠశాల (కేటిదొడ్డి గురుకుల పాఠశాల) వద్ద నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. ఆరవ తరగతిలో ప్రవేశాల కొరకు విద్యార్థులు ర్యాలంపాడు గురుకుల పరీక్ష కేంద్రానికి చేరుకున్నారు. ఉదయం 11 గంటలకు ప్రవేశ పరీక్ష ప్రారంభంకావల్సి ఉండగా మద్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహించలేదు. దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళనకు దిగ్గారు. విద్యార్థులు భోజనం చేయకుండా మద్యాహ్నం వరకు పరీక్ష పేపర్ కోసం నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొందని, అధికారుల తప్పిదం విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని వారు వాపోయారు. వివరాలోకి వెళ్లితే... ఆదివారం రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ గురుకుల కామన్ ఎంట్రెన్స్ టెస్ట్ (టీజీసెట్-2026) నిర్వహించారు. ఇందులో భాగంగా ధరూర్ మండలం ర్యాలంపాడు లోని కేటిదొడ్డి గురుకుల పాఠశాలలో ఆరవ తరగతిలో ప్రవేశాలకు ఎగ్జామ్ సెంటర్ ను అలాట్ చేశారు ఉదయం 10 గంటలకు నుంచి పరీక్ష కేంద్రాలకు చేరుకున్న విద్యార్థులు ఉదయం 11 గంటలకు పరీక్ష ప్రారంభం కానున్నాయి. ఇంతలో నే ఆరవ తరగతి ప్రవేశ పరీక్షకు సంబందించిన సెట్ పేపర్ తారుమారయింది ఒక పేపర్ కు బదులు మరో పేపర్ రావడంతో అధికారులు ఆలస్యం చేశారు. మద్యాహ్నం 1 గంట వరకు పరీక్ష నిర్వహించకపోవడంతో విద్యార్థులు ఆందోళనకు గురయ్యారు. ఆరవ తరగతి ప్రవేశాల కొరకు తాము రాయవల్సిన ఎంట్రెన్స్ పేపర్ తారుమరు అయిందని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలియడంతో పరీక్ష కేంద్రం వద్ద ధర్నాకు దిగ్గారు. ఉదయం 11 గంటల నుంచి ప్రవేశపరీక్ష జరుగనున్న నేపథ్యంలో మద్యాహ్నం ఒంటి గంట వరకు విద్యార్థులు పరీక్ష రాయకపోవడానికి గల కారణాలు తెలుపాలంటూ విద్యార్థుల తల్లిదండ్రులు మండిపడ్డారు. వందల మంది విద్యార్థుల తల్లిదండ్రులు అక్కడికి చేరుకోవడంతో పరిస్థితి అదుపులోకి తీసుకవచ్చేందుకు ఎస్ఐ నందీకర్ ఆధ్వర్యంలో పోలీసులు ప్రయత్నించారు. మద్యాహ్నం మూడు గంటలకు ఎట్టకేలకు పరీక్ష నిర్వహించారు. గద్వాలలోని పలు పరీక్ష కేంద్రాల నుంచి తీసుకవచ్చిన ఎగ్జామ్ పేపర్ జిరాక్స్ లతో పరీక్షలు రాయించడం కొసమెరుపు. పరీక్ష కేంద్రం వద్ద జరిగిన సంఘటన పై వివరణ కోరేందుకు అధికారులు ఎవరు అందుబాటులో లేరు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన నాయకులు

**గద్వాల జిల్లా ప్రతినిధి (మానపాడు), ఫిబ్రవరి 22(ప్రభాత ఉదయం)**

మానవపాడు మండలం నారాయణపురం శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయం సన్నిధిలో నారాయణ పురం ఎస్ దివ్యాభాస్కర్ రెడ్డి ఏకైకా పుత్రిక సాహితీ కర్నూలు చెందిన గుండా మీనా రెడ్డి మహేశ్వర్ రెడ్డి కుమారుడు దీపక్ కుమార్ రెడ్డి తో జరిగింది. ఈ వివాహ వేడుకలకు మాజీ వైస్ ఎంపీపీ మాజీ సర్పంచ్ బోరెల్లి సత్య రెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ శేష్ రెడ్డి , మాజీ సర్పంచ్ భీమ్ రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ బి రాము లు , బొంకురూ మాజీ సర్పంచ్ భాస్కర్ రెడ్డి , లోకా రెడ్డి ,ఏం యుగంధర్ రెడ్డి , మాజీ కో ఆఫ్ రేటివ్ డైరక్టర్ ఎం చక్రగిరి వర్ధన్ రెడ్డి ,ధర్మారం మోహన్ రెడ్డి, గద్వాల గిరిజా నరసింహ రెడ్డి ,భార్గవ్ రెడ్డి, ఏం కొండా రెడ్డి కోటేశ్వర్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి లు పాల్గొని ఆశీర్వదించారు.



పరీక్ష కేంద్రాలను తనిఖీ చేస్తున్న డిసిపి, డీసీఓ

## ప్రశాంతంగా ముగిసిన ఉమ్మడి గురుకులాల ప్రవేశ పరీక్ష

**జనగామ జిల్లా కోఆర్డినేటర్ (డిసిఓ) పి.శ్రీనివాస రావు**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22(ప్రభాత ఉదయం)**

తెలంగాణ రాష్ట్రంలోని గురుకులాల్లో ప్రవేశం కోసం నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష జిల్లాలో ప్రశాంతంగా ముగిసినట్లు జనగామ జిల్లా సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ కోఆర్డినేటర్ పి.శ్రీనివాసరావు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు నిర్వహించిన ఉమ్మడి గురుకులాల ప్రవేశ పరీక్షకు జిల్లావ్యాప్తంగా 1779 మంది దరఖాస్తు చేసుకోగా, మొత్తంగా 1692 మంది విద్యార్థులు ప్రవేశ పరీక్షకు హాజరయ్యారని, 87 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా పాలకుర్తి గురుకుల (బాలికల) పాఠశాల , జఫర్ ఘడ్ గురుకుల (బాలికల) పాఠశాల , జనగామ గురుకుల (బాలురుల) పాఠశాల , స్టేషన్ ఘనపూర్ గురుకుల (బాలురుల) పాఠశాల, పై 4 పరీక్షా కేంద్రాలలో ప్రవేశ పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు.



## ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరి

**ప్రతి రైతుకు ప్రత్యేకమైన యూనిక్ ఐడీ**

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22(ప్రభాత ఉదయం)**

ప్రతి రైతు తప్పనిసరిగా ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసి, తన ప్రత్యేక ఫార్మర్ రిజిస్ట్రీ ఐడీని పొందాలని, ఫార్మర్ రిజిస్ట్రేషన్ లేకుండా భవిష్యత్తులో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు పొందడం సాధ్యం కాదని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా స్పష్టం చేసారు. ఫార్మర్ రిజిస్ట్రీ ఐడీ అనేది ఆధార్ కార్డు మాదిరిగా ప్రతి రైతుకు ప్రత్యేకమైన యూనిక్ ఐడీ అని, ఈ ఐడీ ద్వారా రైతు భూముల పూర్తి వివరాలు సమగ్రంగా నమోదు అవుతాయాన్నారు. ప్రభుత్వ పథకాల అమలులో పారదర్శకత, అర్హుల గుర్తింపు, నేరుగా లబ్ధి బదిలీ సులభతరం అవుతుందన్నారు .

**ఫార్మర్ రిజిస్ట్రేషన్ ద్వారా కింది పథకాలు అనుసంధానం**

1. రైతు బంధు
2. ఎరువుల సరఫరా (యూరియా ) ఉ ఫర్టిలైజర్ అప్ ద్వారా
3. ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి
4. వ్యవసాయ యంత్రీకరణ పథకాలు
5. సబ్సిడీ విత్తనాలు
6. పంట ప్రదర్శనలు
7. పంట ఉత్పత్తుల కొనుగోలు.

8 ఇతర వ్యవసాయ సంబంధిత పథకాలు

కాబట్టి, ప్రతి రైతు వెంటనే ఫార్మర్ రిజిస్ట్రేషన్ పూర్తి చేసి, తన యూనిక్ ఐడీని పొందవలన్నారు.

ఇంకా నమోదు పూర్తి చేయని రైతులు ఈ విషయాలను గమనించాలన్నారు

ఫార్మర్ రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన మరిన్ని వివరాల కోసం, నమోదు ప్రక్రియ పూర్తి చేయుటకు, మీ సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారి, పంచాయతీ కార్యదర్శి, గ్రామ వ్యవసాయ సిబ్బంది, లేదా మండల వ్యవసాయ అధికారులను సంప్రదించవచ్చన్నారు.




## ఒక్క నిర్లక్ష్యం.. ఒక జీవితం!

**'అరైవ్ అలైవ్'తో రోడ్డు ప్రమాదాలపై యుద్ధం**

**గద్వాల జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22(ప్రభాత ఉదయం)**

రోడ్డు మీద ఒక చిన్న నిర్లక్ష్యరౌ క్షణం అలసత్వరౌ ఒక కుటుంబానికి జీవితాంతం మానని గాయంగా మారుతోంది. ఈ వాస్తవాన్ని ప్రజలకు గుర్తు చేస్తూ, రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మకశీగా చేపట్టిన 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమం ప్రస్తుతం రెండవ దశగా జోగుళాంబ గద్వాల్ జిల్లాలో విస్తృతంగా కొనసాగుతోంది. జిల్లా వ్యాప్తంగా ఇప్పటి నుండి ప్రతి నెల చివరి వారంలో 'అరైవ్ అలైవ్' ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఇందులో భాగంగా జిల్లా ఎస్పీ టి. శ్రీనివాసరావు. ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు ప్రజలకు రోడ్డు భద్రతపై స్పష్టమైన మార్గనిర్దేశం అందిస్తున్నారు.ముఖ్యంగా మద్యం సేవించి వాహనం నడపడం, అధిక వేగం, హెల్మెట్ మరియు సీట్‌బెల్ట్ వినియోగం లోపించడం వంటి కారణాల వల్ల జరుగుతున్న ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. ప్రమాద బాధిత కుటుంబాలు ఎదుర్కొంటున్న కష్టాలను ఉదాహరణలతో వివరించి, చిన్న జాగ్రత్తలు ఎంతటి ప్రాణనష్టాన్ని నివారించగలవో తెలియజేస్తున్నారు.

ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్‌బెల్ట్ వినియోగించాల్సిందిగా, మద్యం సేవించి వాహనం నడపరాదని, పరిమిత వేగాన్ని పాటించాలని సూచించారు. ముఖ్యంగా యువత ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటిస్తే అనేక ప్రాణాలు రక్షించవచ్చని పోలీసులు పేర్కొన్నారు.

'అరైవ్ అలైవ్' కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం ప్రతి వ్యక్తి సురక్షితంగా తన గమ్యస్థానానికి చేరుకోవడమేనని అధికారులు స్పష్టం చేశారు.

ట్రాఫిక్ నియమాల అమలు కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతగా భావించాలని సూచించారు. మైనర్ డ్రైవింగ్‌ను పూర్తిగా అరికట్టాలని కూడా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది, ద్విచక్ర వాహనదారులు, ఆటో మరియు కార్ డ్రైవర్లు, స్థానిక ప్రజలు చురుకుగా పాల్గొన్నారు.




## వ్యవసాయ యాంత్రీకరణ పథకం సద్వినియోగం చేసుకోవాలి

**జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాష షేక్**

**జనగామ జిల్లా ప్రతినిధి, ఫిబ్రవరి 22(ప్రభాత ఉదయం)**

వ్యవసాయ యాంత్రీకరణ పథకం సద్వినియోగం చేసుకోవాలని, 50 శాతం రాయితీతో రైతులకు వ్యవసాయ యంత్ర పరికరములు జిల్లాలో అందించేందుకు సిద్ధంగా ఉన్నాయని జిల్లా రిజ్వాన్ బాషా షేక్ ఆదివారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఎస్ఎంఏఎం పథకంలో భాగంగా జనగాం జిల్లాకు 2025-26 సంవత్సరానికి గాను 2.73 కోట్ల బడ్జెట్ కేటాయించగా. ఈ పథకంలో బ్యాటరీ పంపులు, తైవాన్ పంపులు, రోటవేటర్లు, విత్తనాలు నాటే మిషన్లు, కేజీ వీల్స్, కలుపు తీసే యంత్రాలు, గడ్డికట్టె యంత్రాలు, డ్రోన్లు, ట్రాక్టర్లు, నాగలి, పవర్ టిల్లర్ పరికరాలు మంజూరయ్యాయన్నారు. రైతులకు నచ్చిన పరికరాన్ని ఎన్నుకొని సంబంధిత కంపెనీలకు రాయితీ పోను మిగతా డబ్బులు డీడీలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. సంబంధిత వ్యవసాయ అధికారులు, వ్యవసాయ విస్తరణ అధికారులు కు దరఖాస్తులు ఇచ్చిన యెడల లక్ష లోపు ధర ఉన్న పరికరాలను మండల కమిటీ, లక్ష కన్నా ఎక్కువ విలువ గల పరికరాలను జిల్లా కమిటీ ద్వారా లబ్ధిదారుల ఎంపిక చేయాల్సి ఉంటుందన్నారు.




## కాలనీ సంక్షేమ సంఘం ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి వాటి పరిష్కారానికి కృషి చేయాలి

**టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్**

**కూకట్ పల్లి, ఫిబ్రవరి 22 (ప్రభాత ఉదయం)**

స్థానిక అసోసియేషన్లు ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి వాటి పరిష్కారానికి కృషి చేయాలని టి పి సి సి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పేర్కొన్నారు. బాలానగర్ డివిజన్ డి సంజీవయ్య కాలనీ, అంబేద్కర్ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులు ఆదివారం రమేష్ నీ నియోజకవర్గ పార్టీ కార్యాలయం హేమ దుర్గా భవన్లో మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనఆశీర్వాదం తీసుకున్నారు. అధ్యక్షుడిగా ఆరెపుల సాయి ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా మంత్రి వినోద రావు, వర్కింగ్ ప్రెసిడెంట్ గా లక్ష్మణ్, ట్రెజరర్ గా అనిల్ కుమార్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో లక్ష్మయ్య, థామస్ తదితరులు పాల్గొన్నారు.



## వెన్నం రాఘవేందర్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మేడారపు సుధాకర్

**పాలకుర్తి,ఫిబ్రవరి 22(ప్రభాత ఉదయం):**

రెడ్యాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు వెన్నం శ్రీకాంత్ రెడ్డి,బిగ్ టివి చైర్మన్ వెన్నం విజయ్ కాంత్ రెడ్డి సోదరుల తండ్రి రాఘవేందర్ రెడ్డి ఇటీవల మరణించగా నేడు దశదినకర్మ కార్యక్రమభాగంలో రాఘవేందర్ రెడ్డి చిత్రపటానికి పూలుచల్లి నివాళులర్పించి వెన్నం సోదరులను కలిసి పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు డాక్టర్ మేడారపు సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం మంటగలిసిన వేళ..

## నాగర్‌కర్నూల్ పసికందు బలి ఒక వ్యవస్థాగత హత్యే!



**నాగర్ కర్నూల్, ఫిబ్రవరి 22(ప్రభాత ఉదయం)**

మానవ నాగరికత పరిణామ క్రమంలో ఒక సమాజం యొక్క నైతిక స్థాయిని కొలిచే అత్యుత్తమ కొలమానం ఆ సమాజం తనలోని అత్యంత బలహీనమైన వర్గాలను, ముఖ్యంగా పసిబిడ్డలను ఎలా సంరక్షిస్తుందనే దానిపై ఆధారపడి ఉంటుంది. తెలంగాణ రాష్ట్రంలోని నాగర్‌కర్నూల్ జిల్లాలో ఇటీవల చోటుచేసుకున్న వరుస విషాదాలు, ముఖ్యంగా కుమ్మెర మల్లన్న జాతరలో రెండు నెలల పసికందుపై జరిగిన దాడి మరియు తదనంతర మరణం, కేవలం ఒక కుటుంబానికి చెందిన వ్యక్తిగత విషాదం మాత్రమే కాదు; ఇది రాష్ట్ర పాలనా యంత్రాంగం, పోలీసు వ్యవస్థ మరియు సామాజిక నైతికత ఎదుర్కొంటున్న తీవ్రమైన సంక్షోభానికి నిదర్శనం. కుమ్మెర మల్లన్న జాతర ఘటన: రాజకీయ అహంకారం మరియు పసిబిడ్డ ప్రాణం, ఈనెల 18న నాగర్‌కర్నూల్ జిల్లా కుమ్మెర మల్లన్న స్వామి దర్శనానికి వచ్చిన ఒక నిరుపేద కుటుంబంపై జరిగిన దాడి ప్రజాస్వామ్య వ్యవస్థలోని లోపాలను ఎత్తిచూపుతోంది. దర్శన టికెట్ల విషయంలో తలెత్తిన చిన్న వివాదం, అధికార పార్టీకి చెందిన నాయకుల అమానుషత్వానికి కారణమైంది. ఈ ఘటనలో పసికందు ప్రాణం పోవడమనేది వ్యవస్థాగత వైఫల్యానికి పరాకాష్టగా నిలుస్తుంది.కుమ్మెర గ్రామానికి చెందిన విలుకేశ్వరం చాకలి చంద్రకళ తన కుమారుడు గణేష్, కోడలు మాణిక్య మరియు రెండు నెలల పసిపాపతో కలిసి స్వామి దర్శనానికి వెళ్లారు. ఉచిత దర్శనం విషయంలో ఆలయ నిర్వాహకులతో జరిగిన వాగ్వివాదం చినికి చినికి గాలివానలా మారి, భౌతిక దాడికి దారితీసింది. ఈ దాడిలో పాల్గొన్న వ్యక్తులు కేవలం ఆలయ నిర్వాహకులు మాత్రమే కాదు, వారు స్థానిక రాజకీయ ప్రాబల్యం కలిగిన వారు కావడం గమనార్హం.

ఈ ఘటనలో అత్యంత బాధాకరమైన విషయం ఏమిటంటే, తల్లి ఒడిలో ఉన్న రెండు నెలల చిన్నారిని కూడా చూడకుండా నిందితులు కాలితో తన్నినట్లు బాధితులు ఆరోపించారు.

ఈ దాడి వల్ల తీవ్ర అస్వస్థతకు గురైన శిశువు నాగర్‌కర్నూల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ శనివారం ప్రాణాలు విడిచింది.

ఇది నేరుగా భారత శిక్షాస్మృతి (ఖూజ) లేదా భారతీయ న్యాయ సంహిత (దీచీూ) ప్రకారం హత్య లేదా హత్యాయత్నం కిందికి వస్తుంది.రాజకీయ ప్రాబల్యం పోలీసు నిష్క్రియాపరత్వం:

తెలంగాణలో అధికార మార్పిడి జరిగిన తర్వాత, స్థానిక స్థాయిలో అధికార పార్టీ నాయకుల అరాచకాలు పెరిగిపోయాయనే విమర్శలు ఈ ఘటనతో బలపడుతున్నాయి.

కుమ్మెర మల్లన్న ఘటనలో స్థానిక కాంగ్రెస్ సర్పంచ్ తుకారాం రెడ్డి సమక్షంలోనే ఈ దాడి జరిగినట్లు ప్రత్యక్ష సాక్ష్యాలు బాధిత కుటుంబ సభ్యులు పేర్కొంటున్నారు.

**అధికార యంత్రాంగంపై రాజకీయ ఒత్తిడి:**

సర్పంచ్ వంటి రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తి హింసను అరికట్టాల్సింది పోయి, దానికి మద్దతుగా నిలవడం అనేది "చట్టబద్ధ పాలన" విచ్ఛిన్నానికి సంకేతం.

బాధితులు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా, నిందితులపై తక్షణ చర్యలు తీసుకోకపోవడం పోలీసు వ్యవస్థపై రాజకీయ ఒత్తిడిని సూచిస్తుంది. పసికందు మృతదేహంతో బాధిత కుటుంబం మూడు గంటల పాటు రహదారిపై ధర్నా చేయాల్సి రావడం, రాష్ట్రంలో సామాన్యుడికి న్యాయం అందడం లేదనే వాస్తవానికి అద్దం పడుతోంది.రాజకీయ నాయకుల ప్రమేయం ఉన్నప్పుడు పోలీసు యంత్రాంగం చట్టాన్ని అమలు చేయడంలో విఫలమవడం వల్ల బాధితులకు మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోంది. ఈ నేపథ్యంలోనే జాతీయ మానవ హక్కుల కమిషనర్ జోక్యం చేసుకోవాలని సామాజిక కార్యకర్తలు మరియు బాధిత కుటుంబం డిమాండ్ చేస్తున్నారు.

**నాగర్‌కర్నూల్ జిల్లాలో శిశు మరణాల వరుస క్రమం: ఒక లోతైన విశ్లేషణ:**

నాగర్‌కర్నూల్ జిల్లా గత కొంతకాలంగా వరుస శిశు మరణాలకు కేంద్రబిందువుగా మారింది. కుమ్మెర మల్లన్న ఘటన ఒకటయితే, జిల్లాలో జరిగిన మరికొన్ని ఘటనలు శిశు సంరక్షణలో ఉన్న లోపాలను బయటపెడుతున్నాయి.

**వ్యవసాయ క్షేత్రాల్లో నిర్లక్ష్యం - నీటి కుంటల్లో మునిగి మరణాలు:**

ఆగస్టు 2025లో ఉరోకొండ మండలం ముచెర్లపల్లిలో ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు పిల్లలు వ్యవసాయ నీటి కుంటలో మునిగి మరణించారు. బంతి కోసం నీటి కుంటలోకి వెళ్లిన పిల్లలు, కుంట లోతును అంచనా వేయలేక ప్రాణాలు కోల్పోయారు. ఇది కేవలం ప్రమాదం కాదు, వ్యవసాయ క్షేత్రాల వద్ద కనీస భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల జరిగిన "వ్యవస్థాగత హత్య" గానే భావించాల్సి ఉంటుంది.

**వైద్య, భద్రతా వైఫల్యాలు:**

హైదరాబాద్‌లోని ప్రతిష్టాత్మక నీలోఫర్ ఆసుపత్రి నుండి అపహరణకు గురైన మూడు రోజుల పసికందు నాగర్‌కర్నూల్ జిల్లా బండారుపల్లి గ్రామంలో మరణించి పూడ్చిపెట్టబడటం రాష్ట్రంలోని శిశువుల భద్రతపై ప్రశ్నలు లేవనెత్తుతోంది. ఒక ప్రభుత్వ ఆసుపత్రి నుండి పసిబిడ్డను సులభంగా అపహరించుకుపోవడం, ఆపై ఆ బిడ్డ ప్రాణాలు కోల్పోవడం అనేది ఆరోగ్య శాఖ యొక్క ఘోర వైఫల్యం.

మరో ఘటనలో ఉప్పునుంతల మండలంలో ఒక తండ్రి తన ముగ్గురు పిల్లలను సజీవ దహనం చేసి తాను కూడా ఆత్మహత్య చేసుకున్నాడు. కుటుంబ కలహాలు కారణమని పోలీసులు చెప్తున్నప్పటికీ, ఇటువంటి తీవ్రమైన నిర్ణయాలను అడ్డుకోవడంలో సామాజిక కౌన్సెలింగ్ వ్యవస్థలు పూర్తిగా విఫలమయ్యాయని స్పష్టమవుతోంది.

జాతీయ మానవ హక్కుల కమిషన్ సుమోటో అధికారాలు:

రాష్ట్ర ప్రభుత్వం, స్థానిక పోలీసులు విఫలమైనప్పుడు, పౌరుల ప్రాథమిక హక్కులను కాపాడటానికి రాజ్యాంగం కల్పించిన గొప్ప ఆయుధం ఎన్ హెచ్ ఆర్ సి.

కుమ్మెర మల్లన్న ఘటనలో రెండు నెలల శిశువు ప్రాణం పోవడం అనేది మానవ హక్కుల తీవ్ర ఉల్లంఘన కిందకు వస్తుంది.

**చీ౦=జ జోక్యానికి ఉన్న చట్టపరమైన ప్రాతిపదిక:**

చీ౦=జ గతంలో అనేక సార్లు ఇటువంటి ఘటనలపై సుమోటోగా కేసు నమోదు చేసింది. ఉదాహరణకు, ఉత్తరప్రదేశ్ లోని కన్నౌజ్ లో వైద్యుల నిర్లక్ష్యం వల్ల పసిబిడ్డ మరణించినప్పుడు కమిషన్ తీవ్రంగా స్పందించింది.

ఢిల్లీలో ఆసుపత్రి వాష్‌రూమ్‌లో ప్రసవించి సౌకర్యాలు లేక శిశువు మరణించిన ఘటనలో కూడా చీ౦=జ నోటీసులు జారీ చేసింది.

కుమ్మెర మల్లన్న ఘటనలో నిందితులు రాజకీయ పలుకుబడి ఉన్నవారు కాబట్టి, వారు సాక్ష్యాలను తారుమారు చేసే అవకాశం ఉంది. అందువల్ల, చీ౦=జ ఈ క్రింది చర్యలు తీసుకోవాలని న్యాయ నిపుణులు సూచిస్తున్నారు.

సుమోటో కేసు నమోదు: మీడియా నివేదికల ఆధారంగా తక్షణమే విచారణ ప్రారంభించడం.

స్వతంత్ర విచారణ: స్థానిక పోలీసుల నివేదికపై ఆధారపడకుండా, కమిషన్ తన స్వంత విచారణ బృందాన్ని పంపడం.

ముందస్తు రక్షణ: బాధిత కుటుంబానికి మరియు సాక్షులకు రక్షణ కల్పించడం.

నష్టపరిహారం: బాధ్యులపై కఠిన చర్యలతో పాటు, బాధిత కుటుంబానికి భారీ నష్టపరిహారం అందించడం.

తెలంగాణలో గతంలో నల్గొండలో మధ్యాహ్న భోజన పాత్రలో పడి ఐదేళ్ల బాలుడు మరణించినప్పుడు కూడా చీ౦=జ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు ఇచ్చింది. ఈ అనుభవం దృష్ట్యా, నాగర్‌కర్నూల్ ఘటనపై కూడా కమిషన్ జోక్యం చేసుకోవడం అనివార్యం.

చట్టపరమైన విశ్లేషణ: శిశువుపై దాడి, హత్య

రెండు నెలల పసికందుపై భౌతిక దాడి చేయడం అనేది సాధారణ నేరం కాదు. పసిబిడ్డల శరీర నిర్మాణం అత్యంత సున్నితంగా ఉంటుంది. వారిపై చిన్నపాటి దెబ్బ కూడా ప్రాణాంతకంగా మారవచ్చు.

వర్తించే చట్టాలు, శిక్షలు.

నిందితులపై నమోదు చేయాల్సిన విభాగాలు:

ఖూజ సెక్షన్ 302 (హత్య): శిశువు మరణానికి నేరుగా కారణమైనప్పుడు.

ఖూజ సెక్షన్ 307 (హత్యాయత్నం): దాడి సమయంలో శిశువు మరణించవచ్చని తెలిసినా దాడి చేసినందుకు.

జీబజవఅఅశ్రీవ జీబర్అఎవ (ఝుతీవ ఖఅఅ ౯ాతీశీవష్ఱశీఅ శీట జష్ట్రఱశ్రీ‌ంతీవఅ)ా‌చ్ట్, 2015: పిల్లలపై క్రూరత్వానికి పాల్పడినందుకు ప్రత్యేక చట్టాల కింద విచారణ జరపాలి.ఈ ఘటనలో నిందితులు ఒక సామాన్య కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేయడమే కాకుండా, వారి మనుగడనే దెబ్బతీశారు. రాజకీయ ప్రాబల్యం వల్ల ఎఫ్ఐఆర్ (ఖీ×=) నమోదులో జాప్యం జరిగినా లేదా సెక్షన్లను బలహీనపరిచినా, అది న్యాయవ్యవస్థపై ప్రజలకు ఉన్న నమ్మకాన్ని సడలిస్తుంది.

నాగర్‌కర్నూల్ జిల్లాలో ప్రభుత్వ ఆసుపత్రిలో శిశువు చికిత్స పొందుతూ మరణించడం వెనుక వైద్య నిర్లక్ష్యం ఉందా అనే కోణంలో కూడా దర్యాప్తు జరపాలి. ఒకవేళ దాడి జరిగిన వెంటనే సరైన వైద్యం అంది ఉంటే ఆ బిడ్డ బతికే అవకాశం ఉండేదేమో పరిశీలించాలి.

సామాజిక వైఫల్యం మరియు భవిష్యత్తు కార్యాచరణ

రెండు నెలల పసికందు ప్రాణం పోవడం కేవలం ఒక కుటుంబం బాధ కాదు, అది సమాజం యొక్క వైఫల్యం. రాజకీయాల కంటే మానవత్వం గొప్పదని చాటిచెప్పాల్సిన బాధ్యత అందరిపై ఉంది.

రాజకీయ సంస్కృతి మార్పు: అధికార పార్టీకి చెందిన నాయకులు తాము చట్టానికి అతీతులమని భావించే సంస్కృతికి స్వస్తి పలకాలి. సర్పంచ్ తుకారాం రెడ్డి వంటి వారిపై తక్షణమే అనర్హత వేటు వేయాలి.

గ్రామీణ ప్రాంతాల్లో రక్షణ: జాతరలు, ఉత్సవాల వంటి రద్దీ ప్రదేశాలలో పోలీసు బందోబస్తు పెంచడంతో పాటు, సామాన్యుల రక్షణకు అత్యధిక ప్రాధాన్యత ఇవ్వాలి.

శిశు సంరక్షణ విధానం: రాష్ట్రవ్యాప్తంగా శిశువుల ఆరోగ్యం మరియు భద్రతపై ఒక సమగ్ర విధానాన్ని రూపొందించాలి. ఆసుపత్రుల నుండి అపహరణలు జరగకుండా నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలి.

నాగర్‌కర్నూల్ జిల్లాలో జరిగిన ఈ అమానుష ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం మౌనం వీడాలి. కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి. పసికందు ప్రాణానికి విలువ లేని పాలన అర్థరహితం.

జాతీయ మానవ హక్కుల కమిషన్ (చీ౦=జ) ఈ ఘటనను సుమోటోగా స్వీకరించి పూర్తిస్థాయి దర్యాప్తు జరపాలి.

దాడికి పాల్పడిన ఉండ్యాల శ్రీనివాస్ రెడ్డి మరియు ఇతర కాంగ్రెస్ నాయకులను తక్షణమే అరెస్ట్ చేసి, వారిపై హత్య కేసు నమోదు చేయాలి.

విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలి.

బాధిత కుటుంబానికి ఒక కోటి రూపాయల నష్టపరిహారం మరియు కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలి.

మానవత్వం మంటగలిసిపోతున్న ఈ రోజుల్లో, చట్టం తన పని తాను సక్రమంగా నిర్వహించినప్పుడే ప్రజలకు ప్రజాస్వామ్యంపై నమ్మకం కలుగుతుంది. "జీబర్అఎవ ఖీశీతీ ×అట్ఝుత్" అనేది కేవలం ఒక హ్యాష్‌ట్యాగ్ కాదు, అది ఒక సమాజం తన తప్పును దిద్దుకోవడానికి చేసే ఆర్తనాదం. న్యాయం జరగాలి, అది వెంటనే జరగాలి. నాగర్‌కర్నూల్ ఘటనలో దోషులను శిక్షించడం ద్వారా భవిష్యత్తులో ఇటువంటి అకృత్యాలు జరగకుండా ఒక బలమైన హెచ్చరికను పంపాల్సిన అవసరం ఉంది.

తెలంగాణలో శిశువుల భద్రత అనేది ఒక తీవ్రమైన మానవ హక్కుల సమస్యగా పరిణమించింది. రాజకీయ పలుకుబడితో ప్రాణాలను బలితీసుకునే వారిని ఉపేక్షించడం అంటే, మరో విషాదానికి ఆహ్వానం పలకడమే. అందువల్ల, ఎన్ హెచ్ ఆర్ సి ఉన్నత న్యాయస్థానాలు ఈ విషయంలో జోక్యం చేసుకుని బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతున్నాము.

మానవీయ విలువలపై దృష్టి సారించినప్పుడే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుంది.



## సర్పంచ్ మహేందర్‌పై అవాస్తవ ఆరోపణలు

### ముక్త కంఠంతో ఖండించిన గ్రామ ప్రజలు

**పాలకుర్తి,ఫిబ్రవరి 22 (ప్రభాత ఉదయం):**

జనగామ జిల్లా పాలకుర్తి మండలంలోని గుడికుంట తండా గ్రామపంచాయతీలో గ్రామ సభ ద్వారా ప్రజల ఆరోగ్యానికి ఇబ్బంది కలిగించే కొనో కార్పస్ చెట్లను తొలగించాలని తీర్మానం చేసి తొలగించారు.చెట్ల తొలగింపు లో సర్పంచ్ అవినీతికి పాల్పడ్డాడని ప్రత్యర్థులు ఆరోపించారు. ఆ ఆరోపణలకు నాకు ఎలాంటి సంబంధం లేదని, నేను ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ ని,తండా అభివృద్ధికి మాత్రమే పాల్పడుతానని సర్పంచ్ మహేందర్అన్నారు.గుడికుంట్ల తండాలో సర్పంచ్ పై వచ్చిన అవాస్తవ వార్తలను ఖండించిన గ్రామస్థులు.అధికారులు తప్పుడు మాటలను నమ్మవద్దని ,తండా వాసులతో సమగ్ర విచారణ జరపాలని సర్పంచ్ ఈ సందర్భంగా డిమాండ్ చేశారు .ఈకార్యక్రమంలో గుగులోతు బుజ్జమ్మ , బానోతు పెద్ద బుజ్జి, బానోతు గౌరమ్మ, భూక్యా గణేష్, అజ్మీరా కవిత,గ్రామ పెద్ద మనుషులు బానోత్ భోజ్య నాయక్ బానోత్ రాక్రియ నాయక్ ,అజ్మీర మోహన్ నాయక్ ,బానోత్ బాలోజి నాయక్,అజ్మీరా హనుమంతు నాయక్,భూక్యా మదన్ నాయక్,బానాతు బీలు, గ్రామ నాయకులు, యువకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.




## ఆల్ ఇండియా ఎయిడ్స్ కంట్రోల్ ఎంప్లాయిస్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

**హైదరాబాద్, ఫిబ్రవరి 22 (ప్రభాత ఉదయం)**

ఆల్ ఇండియా ఎయిడ్స్ కంట్రోల్ ఎంప్లాయిస్ అసోసియేషన్(ఏఐఏసీఈఏ) జనరల్ బాడీ సమావేశాన్ని ఆదివారం న్యూ ఢిల్లీ హోటల్ ఆరాలో నిర్వహించారు. ఈ సమావేశంలో సంస్థను మరింత బలంగా, ఐక్యంగా, ప్రభావవంతంగా మార్చేందుకు కొత్త జాతీయ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జాతీయ అధ్యక్షులుగా పొలిమెట్ల చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శిగా ఆశిష్‌కుమార్‌సింగ్, కార్యదర్శిగా పూజారెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా బండి సుధాకర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్స్‌గా తనికొండ స్నేహలతలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు పొలిమెట్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, ఉద్యోగ భద్రత, వేతన సవరణ, సర్వీసుల రెగ్యూలరైజేషన్, ఇతర పెండింగ్ డిమాండ్ల సాధన కొసం కొత్తగా ఏర్పడిన కమిటీ సమిష్టిగా పని చేస్తుందన్నారు. ఎయిడ్స్ కంట్రోల్ ప్రొగ్రామ్‌లో పని చేస్తున్న అన్ని ఉద్యోగుల సంక్షేమం, గౌరవం, ఐక్యత, న్యాయమైన హక్కుల కోసం కృషి చేస్తామన్నారు. ఇప్పటి వరకు ఎలా పోరాటం కొనసాగించిందో ఇకముందు కూడా సంస్థ ముందుండి పోరాడుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ సభ్యులు పాల్గొన్నారు.



## నేడు బంజారాల ఆరాధ్య దైవం...

### శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి

**పాలకుర్తి, ఫిబ్రవరి 22(ప్రభాత ఉదయం):**

బంజారాల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించ బడునని,ఈ మహోత్సవానికి ముఖ్య అతిథులుగా పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షురాలు ఝాన్సీ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయనున్నారు. ఈ సందర్భంగా బంజారాలు రాజీవ్ చౌరస్తా నుండి శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఫంక్షన్ హాల్ వరకు మహా ర్యాలీ నిర్వహిస్తారు. తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వ ఆధ్వర్యంలో గిరిజన ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహిస్తున్న విషయం మనందరికీ గర్వకారణం.కావున ఈ పవిత్ర కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న అధికారులు, బంజారా సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, గ్రామ పార్టీ అధ్యక్షులు, యువ నాయకులు, మహిళా నాయకులు , బంజారా కుటుంబ సభ్యులు మన సంస్కృతి, సాంప్రదాయాలను ప్రతిబింబించే బంజారా సాంప్రదాయ వేషాధారణతో అధిక సంఖ్యలో పాల్గొని భోగ్ బండార్, మహా ర్యాలీ, భోజన కార్యక్రమాలను ఘన విజయవంతం చేయవల సిందిగా ఉత్సవ కమిటీ సభ్యులు విజ్ఞప్తి చేస్తున్నారు.

Printed and Published **MEKALA DAMODAR REDDY** on behalf of DBC Publications, and Printed at Vanitha Graphics, H.No. 3-3-76/123/21, Maruthi Enclave, Attapur, Rajendra Nagar, Ranga Reddy, Telangana-500048. and Published at: H.No. 6-2-4/2, 1st Floor, Shivarampally , NPA, Rajendra Nagar, Ranga Reddy Telangana-500052. **Editor: MEKALA DAMODAR REDDY. "RNI. Title- Code: TELTEL12231**. Cell:9391089608